ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)
సంవత్సరం కంటా 28 00 | 6 మాసముల కంటా 7 00
3 మాసముల కంటా 14 00 | వెం కంటా కోరుకున్నారా 2 50
వెంకటా ఆపిసుకుగాని వెంటనుకుగాని కోరకగా 3 40
విడిప్రతి వెలలు 0.07న. పై ఆదివారం విడిప్రతి 0 18
మీ చిరునామా ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

Regd, No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 81

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 21-6-1960 | THE ANDHRA PATRIKA - MADRAS | 6 పుటలు 7 నయాపైసలు

జి.వి.రెడ్డి అండ్ కో రిజిస్టర్డ్
గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా
సుప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములు
బావిలో మహాసౌడు
కేటలాగు నలభై సవామహా వ్యాధులకు ప్రధాన చికిత్స
లభించుచున్నవి ★ ఉచితం

రష్యాలో పక్షంరోజుల పర్యటనకు రాష్ట్రపతి ప్రయాణం

తన యాత్ర సమస్త ప్రపంచానికి శ్రేయస్కరమని ప్రసాద్ ఉద్బోధ

ఆసియా 'మిత్రునికి' సోవియట్ స్వాగతం: రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, జూన్ 20: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ ఉదయం 6 గంటలకు విమానంలో మాస్కో నగరానికి బయలుదేరి వెళ్లారు. రాష్ట్రపతి అధికార హోదాలో పక్షంరోజులు సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తారు.

ఈ 15 రోజులు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. ఎల్. కపూర్, ఈ ఉదయం రాధాకృష్ణన్‌చే ప్రమాణస్వీకారం చేయించారు.

రష్యాయాత్రలో రాష్ట్రపతివెంట రైల్వేలమంత్రి శ్రీ జగ్జీవన్ రాం, విదేశాంగ కార్యధర్శి శ్రీ ఎస్. దత్తు కూడా వెళ్లారు.

రాష్ట్రపతికి వీడ్కోలు ఇవ్వటానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధానామాత్యుడు నెహ్రూ, ఇతరమంత్రులు, దౌత్య ప్రతినిధులు చాలామంది పాలం విమానాశ్రయానికి వచ్చారు.

రాష్ట్రపతి తాము ప్రయాణంచేసే ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ సూపర్ కాన్‌స్టెలేషన్ విమానం అధిరోహించటానికిముందు, తమ ఈయాత్ర భారతీయులకూ, ప్రపంచ ప్రజలకూ మేలు కూర్చగలదని ఆశిస్తున్నామన్నారు.

రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ పాలం విమానాశ్రయానికి అరుదెంచటంతోటే త్రివిధ సైనికబలగాలు గౌరవ వందనమాచరించాయి. సైనిక వాద్య బృందంజాతీయగీతాన్ని వాయిస్తూండగా రాష్ట్రపతివందన వేదికవద్ద, ఇరువైపులా అంగరక్షకులతో, నిలబడి ఆ వందనం స్వీకరించారు.

పిమ్మట వివిధ దేశాల దౌత్య ప్రతినిధులతో కరచాలనంచేశారు. అనంతరం ప్రధాని ప్రభృతులవద్ద సెలవు తీసుకొన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ రాష్ట్రపతి వెంట విమానం దగ్గరవరకూ వెళ్ళి, సౌహార్దంతో కరచలనంచేసి, సెలవు పుచ్చుకొన్నారు. ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ శ్రీ రాజేంద్రప్రసాద్‌కు పుష్పమంజరిని బహూకరించారు.

విమానం బయలుదేరుతూండగా 21 ఫిరంగులు ప్రేల్చబడ్డాయి.

శ్రీ రాజేంద్రప్రసాద్ ఆకాశవాణికి ఒక సందేశం ఇస్తూ ఇట్లా అన్నారు: నేను ఒక కొత్త దేశం వెడుతున్నాను. ఎన్నో ఆశలతో వెడుతున్నాను. ఈ యాత్రవల్ల భారతదేశానికి ప్రయోజనం వుంటుందనీ, ప్రపంచ శ్రేయస్సుకు కూడా ఇది ఉపకరించగలదనీ నమ్ముతున్నాను.

రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, జూన్ 20: డాక్టర్ రాజేంద్రప్రసాద్ దేశంలో లేని కాలంలో 'రాష్ట్రపతి అధికార విధులను నిర్వర్తించే నిమిత్తం' ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇవ్వాళ ఆ పదవిని స్వీకరించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ జీవన్

4 వ పేజీ చూడండి

వహోత్సుని చతుర ప్రసంగ సంపుటి

క్వాలాలంపూర్ (మలయా), జూన్ 19: మహాత్మా గాంధి చతుర ప్రసంగాల సంపుటి కొత్తదానిని మలయా ప్రసిద్ధ రచయిత శ్రీ ఎస్. దురైరాజ సింగం తెయారు చేశారు. అపూర్వమైన ఈ గ్రంథం 500 పేజీలు వుంది.

ఈ రచయిత మహాత్మా గాంధిని శ్రీలంకలో మూడుసార్లు కలుసుకొన్నాడు. ఆయన చతురతతో పైపుణి తీయనను ముగ్ధుణ్ణి చేసింది. దానితో ఈ విషయమై ఒక పుస్తకం వ్రాయాలనే సంకల్పం ఈయనకు కల్గింది.

80 సంవత్సరాల పై చిలుకు ఎంతో పరిశ్రమించి, ఎన్నో సందర్భాలలో మహాత్ముడు చేసిన చతుర ప్రసంగాలను సేకరించి ఈ గ్రంథం తయారుచేశారు.

ఆరణియార్ ప్రాజెక్టు ఆంధ్రకు బదిలీ

మద్రాస్ ప్రభుత్వం సమ్మతి

హైదరాబాద్, జూన్ 20: ఆరణియార్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి అప్పగించటానికి మద్రాసు ప్రభుత్వము అంగీకరించినట్లు తెలుస్తోంది.

మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుకు ఒక లేఖ వ్రాస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పేర్కొన్న ఉద్యోగికి ప్రాజెక్టు అప్పగించబడుతుందని తెలియజేశారు.

జూన్ 24 లేదా 25 తేదీలలో ఉభయరాష్ట్రాల మంత్రులు సమావేశమై ఆరణియార్ ప్రాజెక్టు జలాల పంపిణీ విషయంలో ఏర్పడ్డ తగాదాను పరిష్కరించుకొనుటకు యత్నించాలని కూడా శ్రీ భక్తవత్సలం సూచించారు.

ప్రాజెక్టును ముందు ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించనిదే మంత్రుల సమావేశంవల్ల ఫలితము లేదని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రికి వ్రాసిన సంగతి తెలిసింది. ఆలేఖ ఫలితముగానే మద్రాసు ప్రభుత్వము ఇప్పుడీ నిర్ణయానికి వచ్చింది.

ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించాలని నిర్ణయించినందుకు సంతోషం తెలుపుతూ పనిని తిడివలన జూన్ 24 25 తేదీలలో మద్రాసు మంత్రి సూచించినట్లు అంతర రాష్ట్ర మంత్రుల సమావేశం సాధ్యంకాదని శ్రీ రాజు తెలియజేశారు. సమావేశం ఎప్పుడు జరుగ వీలవుతుందో దరిమిలా తెలియజేస్తామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉద్యోగిని నియమించినట్లు ఆ ఉద్యోగి యిప్పుడే ప్రాజెక్టును స్వాధీనం చేసుకొనుటకు వెళ్ళినట్లు తెలుస్తోంది.

చండీఘర్, జూన్ 20: దిల్లీనుంటి టికెట్‌నుంచి 422 మంది టికెట్‌కు శరణార్థులు సరిహద్దుదాటి పంజాబ్‌కు చెందిన పటియాలా జిల్లాలో ప్రవేశించారు. కారక్‌లోని భారత సరిహద్దు కాపలా స్థావర అధికారులు ఈ శరణార్థుల ప్రవేశానికి అనుమతించారు.

మద్రాస్ ప్రభుత్వ సిబ్బంది జీతాల హెచ్చింపు: 5 కోట్లు అదనపు ఖర్చు

ఉపాధ్యాయులకు ఎక్కువ లాభించిందని ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, జూన్ 20: 'ఈనెల నుండి అమల్లోకి వచ్చే కొత్త జీతాల అమలు వలన ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాథమిక సెకండరీ ఉపాధ్యాయుల జీతాలబిల్లు 26 కోట్ల నుండి 31 కోట్ల రూపాయలకు పెరుగుందనీ రెండు మూడేళ్ళలో ఈ ఖర్చు రు 33 కోట్లు అవుతుందని" ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కొత్త జీతాల అమలు వలన తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్ర సంపాదనలో 25 నుండి 30 కోట్ల వరకు ఖర్చు కాగలదన్నారు.

"రాష్ట్రంలో 1 లక్ష 78 వేల మంది ఉద్యోగులు వున్నారు. ఇందులో 40 వేల మంది గజెటెడ్ ఆఫీసర్లు. సాంకేతిక నిపుణులుగాని గజెటెడ్ ఉద్యోగుల జీతాలలో పెద్ద మార్పు ఏమీ లేదు. ప్రాథమిక సెకండరీ ఉపాధ్యాయులలో బాగా హెచ్చింపు జరిగింది. మొత్తము అదనముగా అయ్యే ఖర్చులో వీరి శ్రేణి 42% అంటే రు 240 లక్షలు ఖర్చు అవుతుంది. రాష్ట్రం మొత్తం మీద వివిధ యాజమాన్యముల క్రింద 1 లక్ష 13 వేల మంది ఉపాధ్యాయులు వున్నారు. జీతాల సంఘం సిఫార్సులను తమ నిర్ణయాలతో సహా ఇవాళ మదరాసు ప్రభుత్వమువారు ప్రకటించారు.

ఉద్యోగ విరమణ వయఃపరిమితి 58 సం॥ గానే వుండాలని జీతాల నిర్ణయ సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వము అంగీకరించిందని ప్రభుత్వ నిర్ణయాలను ప్రకటిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కొత్తజీతాల అమలు వలన అయ్యే అదనపు ఖర్చును ఎల్లా భరించబోయేది ఇప్పుడే చెప్పలేనని ఆర్థిక మంత్రి అన్నారు. ఉజ్జాయింపుగా ఎంత అదనముఖర్చు అయ్యేది తెలుసునని అయినా ఈ సంవత్సరం బడ్జెటులో అందుకు ఏర్పాటు చేయలేదని అదనపు ఖర్చును భరించేనిమిత్తము ఏమైనా కొత్తపన్నులు వేయవలసివుంటే అవిషయం వచ్చేసంవత్సరం బడ్జెటులో గాని తేలదని చెప్పారు.

జీతాలను సంస్కరించే సందర్భమున కనీస ప్రతిఫలమును నిర్ణయించటం ఇదే ప్రథమం అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రస్తుతము రు. 60 లు వచ్చే ఆఖరు తరగతి ఉద్యోగులు, రు. 100 లు వచ్చే లోయర్ డివిజన్ గుమాస్తాలు 26 వేల మంది వరకు వున్నారు. జీతాలను పెంచి కనీసవేతనము ఇవ్వటానికి సంవత్సరానికి 28 లక్షలు ఖర్చుఅవుతుంది.

కరవు భత్యానికి సంబంధించినంత వరకు కేంద్రవేతన నిర్ణయ సంఘం సిఫార్సును అమలుజరిపాం. ఇకముందు కరవుభత్యము సర్దుబాట్లు అఖిలభారత స్థాయిలో జరుగగలవు.

కొత్తగా నిర్ణయించిన కరవుభత్యము

(6 వ పేజీ చూడుము)

విజయవాడలో రు 10 లక్షల పన్ను బకాయికి కాలదోషం

మిగతా రావలసిన 35 లక్షలు సకాలంలో వసూలుకు కృషి: కమీషనర్ వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 19: ఈ పురపాలక సంఘం 30 లేక 35 లక్షల రూపాయల పన్ను బకాయిలు వసూలుచేయవలసి ఉన్నదనీ, వీటిలో రు 10 లక్షలు బకాయిలకు కాలదోషం పట్టిందనీ, పురపాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ అజిత్ సింగ్ విన్న సాయంత్రం పౌర సంఘసమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

పౌరసంఘం అధ్యక్షుడు శ్రీ చక్రవర్తి చేసిన సూచనలకు సమాధానంచెబుతూ, బకాయిలకు కాలదోషం పట్టకుండా ఉండేందుకు మూడు సంవత్సరాల బకాయిలను పూర్తిగా వసూలు చేయవలసి ఉంటుందనీ, ఉచితమైన సందర్భాలలో బకాయిలు మొత్తాన్ని తప్పాలవారీగా వసూలు చేయవచ్చునని శ్రీ అజిత్ సింగ్ అన్నారు. పురపాలక సంఘం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ, పనులు చురుకుగా చేయిస్తోందన్నారు.

మంచినీరు సరఫరాను గూర్చి ప్రస్తావించి, ప్రస్తుతి ఏర్పాట్లను మార్చేయోచన ఉన్నట్లు శ్రీ అజిత్ సింగ్ తెల్పారు. కృష్ణలంకలో గొట్టపు బావి నిర్మాణం 45 రోజులలో పూర్తి కాగలదనీ, తృతీయ ప్రణాళికలో నిర్మించదలచిన మిగతా రెండు బావుల త్రవ్వకం పని, ప్రభుత్వ అనుమతి లభించిన తరువాత జరుగుతుందనీ చెప్పారు. ఎత్తు అయిన రిజర్వాయర్ లేకపోవటమే, ఇప్పటి నీటికొరతకు ప్రధాన కారణమన్నారు. గొట్టపు బావులవల్ల కలిగే ఫలితాలు సంతృప్తికరంగా లేకపోతే, కృష్ణానది నీటిని వినియోగించుటకే ప్రయత్నం జరుగుతుందన్నారు. భూగర్భ మురుగు పారుదల పథకం పనిని త్వరలో పూర్తి చేయిస్తామనీ పురపాలక సంఘం కృషి చేయిస్తుందనీ వర్షాకాలం రాకముందే రోడ్లు మరమ్మతులు పూర్తి కాగలవనీ చెప్పారు. ప్రతిఇంటిలోనూ మలేరియా సుందుకు చల్లించేందుకు రు 110 వేల ఖర్చుకాగల ఒక పథకాన్ని అమలు చేస్తున్నామని తెల్పారు.

ఇంద్రకీలాద్రిద్వారా రోడ్డు

ఇంద్రకీలాద్రిని తొలిచి రోడ్డు వేసేందుకుగాను ప్రభుత్వం ఆ పర్వతాన్ని పురపాలక సంఘానికి అప్పగించిందనీ ఈ రోడ్డు నిర్మాణంతోపాటు పురపాలక సంఘం రు 50 వేలు ప్రత్యేకించిందనీ, ఆదివారాలలో అంచవాలు తయారు కాగలవనీ ప్రత్యేకాధికారివివరించారు.

నగరంలో పారిశుద్ధ్యాలను మెరుగుపరిచే చర్యలను, అభివృద్ధి పనులను సమన్వయపరిచేందుకుగాను, కట్టడాభివృద్ధి సంఘం రజాకార సంఘం ఆర్థిక మండల సంఘం ఆయాశాఖల ఉద్యోగులతో ఏర్పాటు చేయబడినవి. అధికారులకూడా ఈ సంఘాలలో స్థానం కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది. ఎన్నికైన పురపాలకసంఘం లేని పరిస్థితులలో, ప్రజలతో సహకరించి పారిశుద్ధ్యపనులు పరిశీలించగలమని శ్రీ సింగ్ హామీ ఇచ్చారు.

ప్రత్యేకాధికారి కృషిని పౌరసంఘం ప్రశంసించింది.

కన్నీటి కపటం.

'రైల్వే సిబ్బంది సమ్మె ఆత్మవినాశకరం'

ఈశాన్య రైల్వే సిబ్బంది హెచ్చరిక: సరిహద్దున చైనా ప్రమాదాన్ని గుర్తించాలని హితవు

గౌహతి, జూన్ 19: ఈశాన్య సరిహద్దు రైల్వే ఉద్యోగుల సంఘ సాయకులు నేడు అఖిలభారత రైల్వేఉద్యోగ సంఘానికి దాని అనుబంధ యూనిట్లకు సుర్తింపును ఉపసంహరించ వలసిందిగా రైల్వే మంత్రిత్వశాఖను కోరారు.

"అఖిలభారత రైల్వే ఉద్యోగుల సంఘం, దానికి అనుబంధమైన ఈశాన్య సరిహద్దు రైల్వే మజ్దూర్ సంఘం సమ్మెచేయటకు ప్రయత్నం చేస్తున్నవి. రైల్వేబోర్డుతో సంప్రతింపులు ప్రారంభి మైనప్పుడు సమ్మెచేసేందుకు ఆధారమేలేదు. దేశంయొక్క ఉత్తర హిమాలయ సరిహద్దున చైనా తీవ్రంగా భయపెట్టచూసే సమయంలో సమ్మె చేయటం ఆత్మ వినాశకరంగాను, అజాతీయంగాను ఉంటుంది." అని ఈశాన్య సరిహద్దురైల్వే ఉద్యోగులసంఘం ప్రకటనలో హెచ్చరించింది. ఈ ప్రకటనలో సంఘ అధ్యక్షుడు, ముఖ్య కార్యదర్శులు సంతకాలు చేశారు.

ఈశాన్య సరిహద్దురైల్వే మజ్దూర్ సంఘ ముఖ్యకార్యదర్శి శ్రీ ప్రియగుప్త "కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘం చేపినదానికు జవాబుగానిన్న ప్రారంభమైన సమ్మెకు మద్దతు తెలుపుతూ వేల రైల్వే ఉద్యోగులు అఖిలభారతసమ్మెకు ఇదొక మెట్టుగా పోటు చేశారు" అన్నారు.

"కొండవ 'చేరమీమహ్' చేసిన సిఫారసులు ఆనందకరం రైల్వే ఉద్యోగుల సంఘాలతోకూడా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలు వారి 6 కోర్కెలవిషయమై ప్రభుత్వంతో సంప్రతించినవి. కాని ఫలితాలు నిష్ప్రయోజనం" అని ప్రకటనలో పేర్కొన్నారు.

బొంబాయి మార్కెటు

బొంబాయి, జూన్ 20:

నండి రెడీ	రు. 212 14.0
బంగారం రెడీ	రు. 126-5-0
వెండి	రు. [illegible]

బంగారు మురుగులకోసం పసిబాలుని హత్య

ఒంగోలు, జూన్ 17: తూతిముక్కల గ్రామంలో ఆరు బయట తల్లి పక్కలో నిద్రపోతున్న రెండుసంవత్సరాల బాలుని ఎత్తుకుపోయి, పొలారమీదకు తీసుకువెళ్లి చంపివేసి, ఆపసిబాని చేతులకువున్న బంగారపు గాజులు దొంగిలించారు. ఒంగోలు పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ కోకా సుబ్బారావు, గుంటూరు పోలీసు సూపరింటెండెంటు వి. వి. శ్రీ ఎం. ఖాదింహుస్సేన్ ఈ దుష్టసంఘటన జరిగినచోటికి వచ్చారు. ఎం. కోటయ్య అనేవానినిఅరెస్టుచేసి, అతని వద్ద సొత్తు పట్టుకున్నారు.

ENGINEERING EDUCATION

కేంద్ర, మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ కోర్సులలో శిక్షణ పొందుటకు మా ఎ.ఎం.ఐ.ఇ. (ఇండియా) కోర్సులో చేరండి. మా ఎ.ఎం.ఐ.ఇ. పరీక్ష, ఇంజనీరింగులో యూనివర్సిటీ డిగ్రీతో సమానమైనదిగా ప్రభుత్వమువారిచే, సుప్రీంకోర్టుచే కూడా. ఇంటర్మీడియట్ & బి.ఎస్.సి. గణితమువారికి యీ కోర్సు కొనసాగింపు 3 సంవత్సరాలు ప్రీ యూనివర్సిటీ & ఎస్.ఎస్.ఎల్.సి. ఆదివిద్య అభ్యర్థులకు 4 సంవత్సరాలు. కోర్సులు సవరింపబడినవి.

మా కాలేజి 1949 సం॥ లో స్థాపింపబడినది. ఇండియాలోని ఇటువంటి కాలేజీలలో కెల్లా యిదియే గొప్పది. ఈ కాలేజి కార్యక్రమము అను మంత్రులు, చీఫ్ ఇంజనీరు మెచ్చుకొనియున్నారు.

ప్రాస్పెక్టస్ & దరఖాస్తు ఫారములు కావలసినవారు మనియార్డరు ద్వారా రు. 1-25 పంపి Principal MADRAS COLLEGE OF ENGINEERING, Chintadripet, Madras 2. వారికి వంటి పొందవచ్చును. మా పేరు, అడ్రసు, ఎం. వి. పూపతులో పెద్ద అక్షరాలతో బి.కె.బి.కి గా వ్రాయండి. ఎ. ఎం. ఐ. సి. ఇ. (లండన్), ఎ.ఎం.ఐ.ఎంఇసి.ఇ. (లండన్), ఎ.ఎం.ఐ.ఇ. (లండన్) పరీక్షలకు కూడా శిక్షణ యివ్వబడును. కాలేజి 27-6-60 తేదీన తెరవబడును.

పి. జి. బిందు మాధవరావు బి.ఎస్.సి., బి.ఇ., ఎం.ఐ.ఇ (ఇండియా), ప్రిన్సిపాల్.

డెహ్రాడూన్ వద్ద మోరవిమాన ప్రమాదం

అణుశక్తి శాఖ డైరక్టర్ డా. ఘోష్ ఆయనభార్యసహా 4 గురి మృతి

డెహ్రాడూన్, జూన్ 20: ఇవ్వాళ్టికి 44 మైళ్ళలోగల చక్రతా వద్ద నిన్న ఉదయం ఏళ్ళ మార్టిన్ విమానంకూలి, ప్రఖ్యాత భౌతికశాస్త్రజ్ఞుడు, అణుశక్తిశాఖ డైరక్టర్ డా॥ పి. కె. ఘోష్, ఆయనభార్య, విమానచోదకుడు కెప్టెన్ ఎ బుల్ అమెరికా ఏవియేషన్ వ్యాపారసంస్థ జేన్ ప్రతినిధి పోల్ బర్గ్ ప్రాణాలు కోల్పోయారు.

డా॥ పి. కె. ఘోష్, విమానచోదకుడు అక్కడికక్కడే మరణించారు. శ్రీమతి ఘోష్, పోల్ బర్గ్, తక్రత్ మిలిటరీ ఆస్పత్రిలో చనిపోయారు.

శ్రీ ఘోష్, శ్రీమతి ఘోష్ మృతదేహాలు పరీక్షచేసేందుకు నేడు ఢిల్లీకి తెస్తారు. ఆయన వయస్సు 61 సంవత్సరాలు. ఒక కుమారుడున్నాడు. ప్రమాదానికి గురియైన ఈ ఏర్ కమాండర్ 2 ఇంజన్లు, 7 సీట్లుగల విమానంపారదర్శిత్వాన్ని పరిశీలించేందుకు ఢిల్లీకి తెచ్చారు. ఇవ్వాళ్ళ ఉదయం కేంద్రరవాణా శాఖమంత్రి శ్రీ పి. సుబ్బరాయన్, సివిల్ అవియేషన్ ఉద్యోగులు పత్రికా విలేకరులు ఈ విమానంలో ప్రయాణం చేపారు. (ప్రదర్శనకు)

ఆదివారం 7 గంటలకు ఢిల్లీ పాలం విమానాశ్రయంనుండి బయలుదేరి 1½ గంట తర్వాత చక్రతకు 1½ మైళ్ళదూరంలో వున్న 'మాట్ కాంగ్రా' అనే పల్లెవద్ద కూలింది. ఈ తూరదృష్ట విమానంలో 6వ వాడుగవుండిన అణుశక్తిశాఖ ముఖ్యశాస్త్రజ్ఞుడు డా॥ భట్నాగర్ అపాయకరస్థితిలో వున్నట్లు తెలిసింది. అణుశక్తిశాఖముఖ్య సెంట్రిఫిక్ అధికారి డా॥ ఎ. యస్. భట్నాగర్ కూడా గాయపడ్డాడు. కాని నిరపాయంగా వున్నారు.

శ్రీ పోల్‌బర్గ్ అమెరికా ఆగ్నేయ ఆసియా విమానసర్వీసు సంస్థ ప్రతినిధిగ హాంగ్‌కాంగ్‌లో వుండేవాడు.

అమెరికా విమానం కూలి 8 మృతి

టోక్యో, జూన్ 19: "నేడు కురిబామోలోని అండెరిజ్ విమానాశ్రయం దగ్గర అమెరికా మిలిటరీ ఎయిర్‌ట్రాన్స్పోర్టు సర్వీసు విమానం "గోల్డ్ మాస్టర్" కూలి ముక్కలు మరణించారు. "అని నెదర్‌లాండ్స్ పత్రికావ్యవహారాల శాఖ నేతాత్రి మంత్రి ద్వారా తెల్పింది.

ప్యాసెంజరు రైలుతో బస్సు ఢీ

గోరఖ్‌పూర్, జూన్ 20: నిన్న గోలా గోకర్‌ణ్ నాథ్, రాజగంజ్ స్టేషన్ల మధ్యనున్న క్రాసింగ్ లెవల్ వద్ద ఒక బస్సు ప్యాసింజరురైలుతో ఢీకొనగా 18 మంది గాయపడ్డారు. వారిలో 4 గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఈ స్టేషనులు ఈశాన్య రైల్వే మైలాని సీతాపూర్ సెక్షన్‌లో వున్నవి.

గాయపడినవారికి 14 మంది కంటగోలా గోకరణ్ నాథ్ ప్రభుత్వాసుపత్రికి తీసుకపోయారు. తక్కిన 4 గురిని మైలాని మండి (మండల్ లిమిట్) రైలులో లఖీంపూర్ తీసుకపోయి ఆస్పత్రిలో చేర్చారు.

ప్రమాద కారణం తెలియలేదు.

మీర్ అక్బర్ అలీఖాన్‌కు భార్యా వియోగం

హైదరాబాద్, జూన్ 20: భార్య చనిపోయినందుకు గాను పార్లమెంటు సభ్యుడు శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్‌కు హైదరాబాదుభూతి సందేశం పంపారు.

నిన్న అంత్యక్రియలకు హాజరుకాలేకపోయిన ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, నవాబ్ జహీర్ యార్‌జంగ్ దంపతులు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు అధికారులు, అనధికారులు ప్రముఖులు పలువురు శ్రీ అక్బర్ అలీఖాన్ ఇంట్లోకెళ్లి శోకాభిమానం తెలిపారు.

ఆయనభార్యసహా 4 గురి మృతి

4 వ పేజీ చూడుము

ఆంధ్రపత్రిక
సంగ్రహ ప్రకటనలు

సంగ్రహ ప్రకటనద్వారా చేసే ప్రకటనలన్నియు వెంటనే ఫలితములిచ్చును. మీ అవసరములకు తగినట్లు అనేకవిధములైన శీర్షికలు కలవు. ప్రకటన రేటు పం॥ 1 టికి రు 1-50. ప్రకటన కనీస మొత్తము : రు 5/- బాక్సు నెంబరుకు రు 1 అదనము. మీ ప్రకటన కాపీ సంపూర్ణ వివరములకు వ్రాయండి :

మేనేజరు,
నెం. 7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

కింగ్ ఫిషర్
అల్బా మెరైన్
నీలి మందు
కలయవారు :
టి. పి. గ మమూర్తి కాకినాడ.

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు
కావలెను

ఆంధ్రా యూనివర్సిటీ, న్యూక్లియర్ ఫిజిక్స్ శాఖలో పనిచేయుటకు ఒక టెక్నికల్ అసిస్టెంటు ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము స్కేలు రు 125-5-150 మరియు రూల్సు ప్రకారము రాగల అలవెన్సులు అనుమతింపబడును. దరఖాస్తుదారుల్లు, ప్రభుత్వ తరగతి ఫిజిక్స్ పట్టభద్రులుగా వుండవలెను. లేక లెక్చరులుగా వుండవలెను. మరియు రేడియో ఇంజనీరింగు లేక ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా పొంది వుండవలెను. ఎన్ను కోబడిన అభ్యర్థి న్యూక్లియర్ యంత్రములలో శిక్షణ నియ్యబడును. శిక్షణలో ప్రవేశించుటకు ముందుగా అభ్యర్థి కాపు అయిదుసంవత్సరాలకు యూనివర్సిటీలో నియామకాలకు పనిచేసేట్లు అగ్రిమెంటు క్రింద సంతకము చేయవలెను. దరఖాస్తులు బి అభ్యర్థి స్వవివరాలతోనూ, వయస్సు, విద్యార్హత వివరాలతోనూ, ఖచ్చితమైన వివరములు తెలియజేయవలెను. భర్తీచేసిన దరఖాస్తులు శ్రీ జి. స్టాన్లీ బి వారికి 1960 జూలై 28 తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. వివరములకు అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు వారు తమకు రావలసి యుండును.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అలహాబాద్

ఉర్దూ ప్రచారకులు-ఉపాధ్యాయులుగాను పైకిమిలుగాను చేరుటకు దరఖాస్తులు!

1960 జూలై 27 వ తేదీనకు, అలహాబాద్ జిల్లాలోని పంచాయితీ సమితి కార్యాలయంలోను, జిల్లా పరిషత్ యందును గల ప్రాథమిక పాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలందు ఉపాధ్యాయులుగాను పైకిస్థులుగాను నియమింపబడుటకున్నూ, మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమింపబడుటకున్నూ తగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పై ఉద్యోగములకు అర్హతగలవారినిఇంటర్వ్యూకు పిలిచినప్పుడు, తమ స్వంత ఖర్చులతో, జిల్లా పరిషత్తు ఆఫీసులో జిల్లావిద్యాశాఖ డిప్యూటీడైరెక్టరు ముందు హాజరు అయుటకు సిద్ధముగా వుండవలెను. ఎన్ను కోబడిన అభ్యర్థులు, అవసరమైనప్పుడు, నిర్ణయించిన శిక్షణ పొందవలెను. దరఖాస్తులు పూజా కాకుండా పైన, యీ క్రింది వివరములతో పంపుకోవలెను.

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు
2. తండ్రి పేరు
3. ప్రస్తుతపు అడ్రసు
4. శాశ్వతమైన అడ్రసు
5. పుట్టిన తేదీ, స్థలము
6. విద్యార్హతలు
7. గడచిన ఆరుండు యేండ్లలో, ఒక యేడాది కంటే యెక్కువ కాలము గా అభ్యర్థి నివసించుచుండిన అడ్రసు.
8. ఇదివరకు ఉద్యోగము చేసియున్న యెడల, ఆఉద్యోగముల వివరములు

దరఖాస్తులను క్రింది అడ్రసుకు పంపుచూ, కవరుపైన "ప్రాథమిక/మాధ్యమిక/ఉన్నత పాఠశాలలకు ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయిని లేక పెయిడు ఉద్యోగము పైకి నుకు దరఖాస్తు" అని వ్రాసి పంపవలెను. దరఖాస్తు వెంట ఆటెస్టు చేయబడిన సర్టిఫికేటులన్నా కాపీలే పంపవలెను. విద్యార్హతలు, కమ్యూనిటీ సర్టిఫికేటు, ఇతర నిబంధనలు, మరి తులు తెలిసికొనగోరువారు, యీ క్రింది సంకేతముదారునకు తమ స్వంతఅడ్రసుగల "×ఖ" పరిమాణము, 15 సెం॥ పొడవుంటింపిన కవరు జంటిస్తూ, ఉత్తరము వ్రాసి ఉచితముగా తెలిసికొనవచ్చును. మేము తెలిపినట్లు స్టాంపులు అంటించిన ప్రత్యేక పరిమాణముగల కవరు పంపని వారికి, వివరములు తెలుపుటకు వీలుపడదు.

ప్రతి అభ్యర్థియూ, జిల్లా పరిషత్తు ఖాతాకు ప్రభుత్వ ఖజానాలలో గాని, స్టేట్ బ్యాంకులలోగాని, రు. 5(అయిదు రూపాయిలు) ఫీజు చెల్లించి, పొందిన చలానా రశీదును, దరఖాస్తుకు జంటింపవలెను. ఈ ఫీజు ఎం.పి. ద్వారా చెల్లించినను అంగీకరింపబడును. మెడ్యూల్సు కులము, లేక మెడ్యూల్డు తెగలు, లేక వెనుకబడిన జాతుల వారు యీ ఫీజు చెల్లించ నవసరంలేదు.

పెద్దపల్లి
జిల్లాపరిషత్, అదిలాబాద్ ఆంధ్రప్రదేశ్

హంగరీలో
అమెరికా గూఢచారి

బుడాపెస్టు, జూన్ 18: 33 ఏళ్ళ పశ్చిమజర్మనీ పత్రికా విలేఖరి శ్రీ కార్లు స్కిమిట్ ను అమెరికా గూఢచారిగ ఆరోపిస్తూ హంగరీలో అరెస్టుచేసారని హంగరీ టెలిగ్రాఫిక్ కార్యాలయం నేటిరాత్రి పేర్కొన్నది.

పత్రికా విలేఖరి పనుల నడలి శ్రీ స్కిమిట్ అమెరికా రహస్యశాఖకు గూఢచారిపనులు చేసేందుకు పూనుకున్నాడని హంగరీ టెలిగ్రాఫిక్ కార్యాలయం పేర్కొన్నది.

కావలెను

తూర్పు గోదావరిజిల్లా, పెద్దాపురం తాలూకా, చంద్రమాంపల్లి పి.ఓ. దివిలి (వయా) సామర్లకోట; సి. ఆర్. & టి. మిడిల్ స్కూలులో పనిచేయుటకు ఈ దిగువ పోస్టులకు దరఖాస్తులుంది 25-6-60 తేదీలోపుగా చేరుటకుకోరబడుచున్నవి. అవసరములో నున్న స్కేళ్ళప్రకారము జీతము, అలవెన్సు ఈయబడును.

1. మిడిల్ స్కూలు హెడ్మాస్టరుగా నుండుటకు అనుభవముగల ఒక టి. ఇడి.
2. జూనియర్ తెలుగు పండిట్.
3. డ్రిల్లు & డ్రాయింగ్ కంబైండ్ టీచరు.

కటకం విశ్వనాథం, కరస్పాండెంటు.

ఆగ్నేయ రైల్వే
ఎంప్లాయిమెంటు నోటీసు నెం: 3

గ్రేడ్ II జనరల్ మెకానిక్ ఉద్యోగములు 9 టికి యీ క్రింద తెలిపిన ప్రోఫెషన్లలో పెడ్యూల్డు కులముల అభ్యర్థులనుండి ఇంగ్లీషుభాషలో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగాలు శాశ్వతికము జీతము స్కేలు రు 60-180 మరియు రూల్సు ప్రకారము మామూలు అలవెన్సులు యివ్వబడును.

అ. తలు: దరఖాస్తుదారుల్లు కూడ్య మిక తరగతివరకుచదివివుండవలెను. (హెచ్చు విద్యార్హత అనగా మెట్రిక్యులేషన్ వరకు చదివియున్న యెడల ఆదన అర్హతగా గమనింపబడును.) మరియు (i) భారతప్రభుత్వ లేబర్ మినిస్ట్రీ యాజమాన్యమందలి టెక్నికల్ ట్రెయినింగ్ సెంటర్లలో, విజయవంతముగా రేడియో మెకానిక్స్ కోర్సునందు పరీక్ష అయివుండవలెను. లేక సిటీ & గిల్డ్స్, లండన్ ఇన్‌స్టిట్యూటువారి రేడియో I మరియు రేడియో సర్వీసింగ్ పరీక్షలకు పరీక్ష, అయివుండాలి లేక అందు సమానమైన పరీక్ష అయివుండవలెను. లేక (ii) పేరుగల రేడియో ఇంజనీర్ల భవనములో కనీసము 3 యేండ్ల కాలము రేడియో మెకానిక్కుగా పనిచేసి యుండవలెను.

వయస్సు: 1-7-60 తేదీనాటికి 18-30 యేండ్ల మధ్యగా నుండవలెను. (ఇందులో పెడ్యూల్డు కులములకు మూడేళ్ళ యేండ్ల వయస్సు పొడిగింపు యివబడియున్నది.)

పోస్టులు నుండియు, ఆ ప్రమాణ జమ్మూ, కాశ్మీరు ప్రాంతములనుండియు కచ్చిత నివాసస్థలము నున్నా తమకులముల అభ్యర్థులకు వయోపరిమితి 40 యేండ్ల వరకు పొడుగును. మాజీ యుద్ధ ఉద్యోగులు వారికిలభించుయుద్ధసర్వీసు అటు పైచేసిన మిలిటరీ సర్వీసు రెండుచేర్చి అభ్యర్థుల వయస్సునుండి మినహా యివ్వబడును.

ఎన్ను కోబడిన అభ్యర్థులు ఆగ్నేయ రైల్వేమీద ఎత్తుటికైనను బోస్టుచేయబడవచ్చును.

వయస్సు, అర్హతలు, అనుభవము, కులము అందులోని శాఖ-తెగ కాబడి వివరములు తెలిపే సర్టిఫికేట్ల కాపీలు దాఖలు చేసికొనవలెను. భర్తీచేసిన దరఖాస్తులను చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్స్ ఇంజనీరు, ఆగ్నేయ రైల్వే, గార్డన్‌రీచ్, కలకత్తా-28 వారికి రిజిస్టరు కవరులో "గ్రేడ్ II జనరల్ మెకానిక్ ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాసి 1960 జూలై 15 వ తేదీనగాని లేక అంతకు ముందుగాగాని చేరునట్లు పంపవలెను.

ప్రభుత్వ ఉద్యోగములోగాని, యితర ఉద్యోగాలలోగాని ఉంటేవారు తమ దరఖాస్తులను తమశాఖలఅధికారుల ద్వారా పంపవలెను. ఇట్టివారి దరఖాస్తులు 1960 జూలై 30 వ తేదీన లేక అంతకు ముందుగా చేరవలెను.

అన్ని విషయములు జాగ్రత్త భద్రపరచేయని దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. క్యాజువాలింగు యేజిభనుగా చేసినా అట్టి అభ్యర్థి యిందుకు అనర్హుడుగా భావింపబడును.

దరఖాస్తు ఫారము:
1. పేరు
2. తండ్రి పేరు
3. నికరమైన పోస్టల్ అడ్రసు
4. స్వంత గ్రామమునకు అతి సమీప మందలి రైల్వే స్టేషన్. ఆ స్టేషన్ యే రైల్వేమీద వుండునదియు
5. విద్యార్హతలు
6. అభ్యర్థి స్వాయగల భాషలు, చదువగల భాషలు
7. అనుభవము
8. యేదైన ఉద్యోగము చేయుచున్న/చేసియున్న-అవివరములు
9. గుర్తింపుకు శరీరమునైగల గుర్తులు రెండు
10. ఒంటరిగా నున్నారా/వివాహమైనదా (వివాహమైనచో ఒకరికంటే యెక్కువమంది భార్యలు గలరా?
11. కుల వివరములు
12. గవర్నమెంటు ఉద్యోగమునుండి దరఖాస్తుదారు లోగడ యెప్పుడైన తొలగింపబడి, అనర్హుడుగా తీర్మానింపబడినారా?

చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్స్ ఇంజనీరు.

క్రీడారంగం

ఆంధ్ర పోలీసులు శివకుమార్ లాల్ ట్రోఫీ

సోకర్ పోటీలో ఐ. ఏ. ఎఫ్ పై గెలుపు: జుల్ఫికర్ ప్రతిభ

హైదరాబాద్, జూన్ 19: నేటి సాయంకాల మిక్కడ గోషామహాల్ స్టేడియమ్‌లో జరిగిన అఖిలభారత శివకుమార్ లాల్ ఫుట్ బాల్ టోర్నమెంటు ఫైనలులో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు కెప్టెన్ గురుమూర్తి టీము భారత వైమానికదళాన్ని 2.0 గోలులతో ఓడించివేసింది. ఇరు సైడ్ లెఫ్ జుల్ఫికర్ ఆ రెండు గోలులూ కొట్టారు.

పోలీసుజట్టు ఇటీవలనే పైజాం గోల్డుకప్‌ను గెలుచుకొన్నది.

వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి బహుమతులు పంచిపెట్టారు. ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ హైదరాబాద్ చాలా మంది ప్రముఖ ఫుట్‌బాల్ ఆటగాళ్ళను, అఖిల భారతస్థాయి అందుకొన్న ఆటగాళ్ళను పరిచయం చెయ్యడం హర్షదాయకమన్నారు. ఆ కంగా యిబ్బంది పడుతున్న క్రీడాకారులకు ఆర్థికసహాయం చెయ్యదగునన్నారు.

ఫుట్‌బాల్ ఆటకు శ్రీ శివకుమార్ లాల్ చేసినసేవను, శిక్షణనిగా రహీంను మంత్రి ఉగ్గడించారు.

బహుమతి ప్రదానోత్సవానికిముందు శ్రీ మొహియుద్దీన్ ప్రసంగిస్తూ ఫుట్‌బాల్ ప్రచారానికి శ్రీ శివకుమార్ లాల్ చేసిన అద్భుతసేవకి ప్రశంసా చిహ్నంగా ఈ టూర్నమెంటు నిర్వహింపబడుచున్నదని అన్నారు. ఏటా దీనిని జరుపగలమన్నారు. ఫుట్‌బాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్న శ్రీ ఎస్. ఎ. రహీం ప్రతిభగూర్చి ఆయన ఉగ్గడించి అర్హులైన క్రీడాకారులకు, ఫుట్‌బాల్ శిక్షణాకేంద్రానికి ప్రభుత్వం ఆర్థికసహాయం చెయ్యదగునన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ శివకుమార్ లాల్‌కు పూర్వపు హైదరాబాద్ ఫుట్‌బాల్ అసోసియేషన్ "కలర్స్" బహుకరించారు.

శ్రీ ఎ. ఎస్. రహీం ప్రసంగిస్తూ రాష్ట్రఫుట్‌బాల్ సమితికి శ్రీ శివకుమార్ లాల్ మార్గదర్శి అన్నారు.

శ్రీ శివకుమార్ లాల్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ ఆటలో ప్రతిభలను తయారుచేసేందుకు హైదరాబాద్ బంగారుభూమి అయినదన్నారు. ఒక్క హైదరాబాద్ 10 మంది ఒలింపిక్ ఆటగాళ్ళను పరిచయంచేసిందంటూ ఇది అందరికి గర్వకారణమని చెప్పారు.

పిమ్కో-పైలు.సి.ఎఫ్ విజయం
మద్రాసు ఫుట్‌బాల్ ఫైనలులో

మద్రాసు, జూన్ 19: నేటిసాయంకాలం కార్పొరేషన్ స్టేడియమ్‌లో జరిగిన మద్రాసు ఫుట్‌బాల్ అసోసియేషన్ టోర్నమెంటు ఫైనలులో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు పిమ్కో స్పోర్ట్స్ క్లబ్‌పై ఒకటికి గోలులో గెలుపొందింది.

పిమ్కో ఫార్వర్డులు ఆశాభంగంకలిగించారు.

పింబుల్డన్ టెన్నిస్
ఆటగాళ్ళ బలాబలాల పరిశీలన

లండన్, జూన్ 20: ప్రపంచం లాన్ టెన్నిస్ పోటీలలో అద్వితీయమైన పింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ నేడిక్కడ ప్రారంభం కాబోతున్నవి. 15 రోజులపాటు ఈ పోటీలు జరుగుతవి.

పౌరాణికులు (ఎమ్ మూర్ లు) మూర్తిమే పాల్గొనే సంప్రదయానికి ఈ సంవత్సరంతో స్వస్తి చెప్పవచ్చు. వచ్చే యేటినుంచి ప్రొఫెషనల్స్ (టెన్నిస్ వృత్తిగల కలవారు) కూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చు.

ఆస్ట్రేలియా ప్రముఖ ఆటగాడు లేవర్, ప్రత్యర్థి జ. బర్డ్ (బ్రిటన్)ల పోటీ ఈ సంవత్సరపు టూర్నమెంటులో మొదటిది.

ఈ సంవత్సరపు ఆటగాళ్ళు సామాన్యమైన ప్రజ్ఞావంతులు మాత్రమే. వీరిలో ప్రేజర్ (ఆస్ట్రేలియా), మూర్ (అమెరికా), లేవర్ లు (ఆస్ట్రేలియా) వరసగ ప్రత్యర్థులను ఓడిస్తూ పైకిరాగలరని ఆశిస్తున్నారు. అయితే ఈమధ్య ప్రదర్శింపబడిన ప్రజ్ఞాప్రాభవాలబట్టి పదిమందిలో ఎవరికైనా పింబుల్డన్ విజేత కావచ్చునుకొంటున్నారు.

లేవర్, ఎమర్సన్ (ఆస్ట్రేలియా), పట్రాంజిలి (ఇటలీ), ఆయాలా (చిలీ), కృష్ణన్ (భారత్), ఎర్ల్ బుఛోల్జ్ (అమెరికా), వీరిలో ఎవరు ట్రోఫీని గెలుచుకొన్నా ఆశ్చర్యపడనవసరంలేదు" పింబుల్డన్ టూర్నమెంటులో "సీడ్-చెయ్యబడిన-గణ్యస్థాన మివ్వబడనికి ప్పానిష్ పాడుగరిగ మెనో పై వారి. ప్రమాదకారి అని చెప్పవచ్చు. ఈయన ఈమధ్యనే క్వీన్స్‌క్లబ్ టూర్నమెంటులో గెలుచుకొని వున్నా.

నిరుడు పింబుల్డన్ ఛాంపియన్ షిప్ గెలుచుకొన్న అమెరికా ప్రతినిధి ఓల్మెడో ప్రొఫెషనల్ గా మారిన విషయం పాఠకులకు విదితమే.

మంగళవారంనాడు స్త్రీల పోటీలు ప్రారంభమౌతవి. ఆరడుగుల ఎత్తువున్న బ్రిటిష్ క్రీడాకారిణి క్రిస్టెయిన్ ట్రూమన్ ఈ సంవత్సరపు స్త్రీల ఛాంపియన్‌షిప్ గెలుచుకొనగలదని స్థానికులు ఆశపడుతున్నా అమె కనీసం ఇంకోసంవత్సరం వేచివుండవలసి వస్తుందని చెప్పినవారు భావిస్తున్నారు.

నిరుడు స్త్రీల ఛాంపియన్ షిప్ గెలుచుకొన్న మారియా బ్యూనో (బ్రాజిల్), ద్వితీయస్థానంవహించిన డార్లీన్ హార్డ్ (అమెరికా)లలో ఎవరు ఈ యేడు ప్రథమస్థానం కలించుకగలరన్నది కొంత దీర్ఘంగా ఆలోచించ దగినదైనా బ్యూనో తిరిగి విజయ మొందగలదని అశించవచ్చు.

క్వీన్స్‌క్లబ్ స్త్రీలపోటీ: ట్రూమన్ విజయం

లండన్, జూన్ 18: క్వీన్స్‌క్లబ్‌లో జరిగిన లండన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో నేడు స్త్రీల ఫైనల్సులో బ్రిటిష్ ప్రముఖ ఆటగత్తె క్రిస్టెన్ ట్రూమన్, కారన్ హాంట్జే అనే అమెరికన్ ఆటగత్తెను 6-4, 6-3 గేములలో ఓడించివేశారు.

సంగ్రహ వార్తలు

చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు జూలై మాసాన నేడేసుంచి తమ భవనంలో రత్న మెమొరియల్ ఓపెన్ టెన్నిస్ టూర్నమెంటు నిర్వహిస్తారు. స్విస్ పద్ధతిపై పోటీలు జరుగుతవి. పోటీలలో పాల్గొనగోరువారు జూలై ఒకటవతేదీ సాయంకాలం ఆరుగంటలలోగా దరఖాస్తులు పంపవచ్చు.

జూన్ 19 వ తేదీన జరిగిన బెల్జియన్ గ్రాండ్ ప్రిక్స్ మోటారు పందెములు నిరుటి ప్రపంచం ఛాంపియన్ జి. బ్రాబామ్ (ఆస్ట్రేలియా) గెలుచుకొన్నట్లు ప్రాంతీయ క్యాంపులుంచి (బెల్జియమ్) వార్త చేరింది. ఈ పోటీలో ఇద్దరు బ్రిటిష్ ప్రతినిధులు— సి. బిన్డ్, ఏ. బ్రూస్ — ప్రమాదాలకులోనై మరణించారు.

తిరుత్తని పార్కులో రేడియో

తిరుత్తని, జూన్ 17: దివాన్ బహదూరు తోల్లిని మునిస్వామి నాయుడు పార్కు (నందవనం)లో గతరాత్రి మద్రాసు ప్రభుత్వ ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం పంచాయతి రేడియో ప్రసారానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జరిగిన సభకు కానన సభ్యుడు శ్రీ కె. విశ్వనాథం అధ్యక్షత వహించారు. పంచాయతి అధ్యక్షుడు శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం సదస్యులకు స్వాగతంచెప్పి ఆనాటి రేడియో ప్రారంభ చరిత్రను సమీక్షించారు. త్రియుతులు ఎన్. రంగనాథ మొదలి, మహమ్మద్ రఫీక్, సి. కదురుకేలు మొదలి ప్రభృతులు కూడా ఉపన్యసించారు.

ఆరాత్రి శ్రీ తోల్లిని మునిస్వామి నాయుడు స్మారకమందిరములో జరిగిన తిరుత్తని తోలూకా పంచాయతి అధ్యక్షులు సమావేశంలో మంత్రి శ్రీ భక్తవత్సలం పాల్గొన్నారు. తిరుత్తని తోలూకా పంచాయతీ అధ్యక్షులు సంఘాధ్యక్షులు శ్రీ సి. చిరంజీవులునాయుడు ప్రభృతులు స్మారకమందిర ముఖద్వారమువద్ద మంత్రికి స్వాగతం చెప్పి వేదికవద్దకు గొనిపోయారు. ఆ తరువాత శ్రీ సి. చిరంజీవులునాయుడు తోలూకా పంచాయతీ అధ్యక్షుల తరఫున మంత్రి శ్రీ భక్తవత్సలంకు సన్మాన పత్రాన్ని సమర్పించారు. పంచాయతీలకు ద్రవ్య వసతిని విరివిగా కల్పించాలని, వెనుకబడిన తిరుత్తని తోలూకాను అన్ని విధాలా అభివృద్ధికి తెచ్చేందుకు ప్రభుత్వం తోడ్పడాలని, తోలూకా రైతుల ఆర్థిక ప్రతిపత్తికి దోహదమయ్యేట్లు ఉపకారములు" స్థాపించాలని సన్మాన పత్రంలో అధ్యర్థించారు. మంత్రి సన్మానమునకు ఉచిత రీతిని ప్రత్యుత్తరమిచ్చి తిరుత్తని తోలూకా అవసరాలను గుర్తింపగలముని హామీ నిచ్చారు. శ్రీ ఆర్. గురప్పనాయుడు వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీకాకుళం యువ రైతు మహాసభ

శ్రీకాకుళం, జూన్ 14: జిల్లా యువజన రైతు మహా సభ ప్రథమ సమావేశం నిన్న పరవస్తు పేటలో శ్రీ పి. హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ టి. రాఘవదాసు స్వాగతమిస్తూ ప్రణాళికా విజయానికి ప్రజా సహకార మవసరమన్నారు. స్వాగత పత్రాన్ని శ్రీ డి. సీతారామయ్య చదివారు. శ్రీ డి. కొండలరావు వార్షిక నివేదిక చదివారు.

అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో అత్యధిక సంఖ్యాకులు వ్యవసాయం మీదనే ఆధారపడి వున్నా జనాభాకు సరిపడిన ఆహారోత్పత్తి జరుగనందుకు విచారం వెలిబుచ్చారు. విద్యావంతులు గ్రామాలకు వెళ్ళి ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టి ప్రచారం చేయాలని సూచించారు. శ్రీ వి. రామారావు సభాప్రారంభం చేస్తూ యువజనులు ఐక్యంగా కృషిచేసే సహకార వ్యవసాయ లక్ష్యం ఫలిస్తుందనీ, రైతులను కూడా దైతృత్వవంతుల చేసిన వారవుతారని తెలిపారు. జిల్లాలో సూరపాడు ప్రాజెక్టు క్రింద నీరు కొంత వృథా అవుతోందని, ఈ విషయం రైతులకు యువజనులు నచ్చజెప్పాలని కోరారు. యువజనులు పార్టీ ప్రాతిపదికపై వ్యవహరించరాదని సూచించారు. శ్రీ సి. మన్మథజగన్నాథం మాట్లాడుతూ వ్యవసాయంలో అనుభవం లేని విద్యావంతులు చేసే ప్రయత్నాలు ఫలించవన్నారు. శ్రీ కొండి మూర్తన్న మాట్లాడుతూ యువ రైతులు గ్రామాలలో బాగా సంఘటితులు కావాలన్నారు. శ్రీ నిర్మలబాబు మహాసభ లక్ష్యాలు తెలిపారు. శ్రీ కొండలరావు వందనసమర్పించారు.

శ్రీ దేశాయ్‌కు పాక్ ఆర్థికమంత్రి ఆహ్వానం

రావల్పిండి, జూన్ 16: పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ మహమ్మద్ షోయిబ్ కొద్దిరోజులలో "భారత్-పాకిస్తాన్‌ల మధ్య నిలిచిపోయిన ఆర్థిక సంప్రతింపులు పునః ప్రారంభించుటకు" భారత ఆర్థికమంత్రి శ్రీ దేశాయ్‌ని రావల్పిండికి ఆహ్వానిస్తూ వర్తమానం పంపుతానని నిన్న యిక్కడ చెప్పారు.

చాలామంది అనవసరంగా కష్టపడుతున్నారు గనక పెన్షన్లవిషయం తేల్చుకుందుకు తాను చాలా ఆతురతగ వున్నానని ఆయన అన్నారు.

పోయినసారి రావల్పిండిలో శ్రీ షోయిబ్ శ్రీ దేశాయ్‌లమధ్య జరిగిన ఆర్థిక సంప్రతింపుల్లో ఒప్పందం కుదరలేదు.

సహకారోద్యమం పట్ల చేనేతవారి అవిశ్వాసం!
గుంటూరు జిల్లా చేనేత సభలో విపర్యయ: ప్రభుత్వ విధానం మారాలని అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, జూన్ 16: చేనేత పరిశ్రమకు కావలసినసూలు న్యాయమైన ధరలకు అందచేసి, చేనేత పారిశ్రామికుడు చుంబత్వరం పొడవువా పనికలిగి వుండటానికి అవసరమైన పెట్టుబడిని సమకూర్చి, మిల్లుబట్టలకు పోటీగా చేనేతబట్టలు విడుదల కానటానికి వీలైన సదుపాయం కల్పించినవారే చేనేత పరిశ్రమ అభివృద్ధి చేనేత పారిశ్రామికులు ఇంతకూడు గుడ్డ కలిగి వుండటం జరుగుతుందని నిన్న యిర్పుట చేనేత కేంద్రములో జరిగిన గుంటూరు జిల్లా చేనేత సహకార సంఘాల మహాసభ తీర్మానించింది.

ఈ సభకు ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య, (యం. ఎల్. ఎ.) అధ్యక్షతవహించారు. సభకు జిల్లా నలుమూలలనుండి చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, గుంటూరు సర్కిల్ డిప్యూటీరిజిస్ట్రారు శ్రీ డి. సత్యనారాయణ, రీజనల్ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ జి. భగవన్నారాయణ, రిటేలు సహకార సూలు మిల్లు మేనేజరు శ్రీ పి. కమలాకరరావు గారలు హాజరయ్యారు.

సభాధ్యక్షులు శ్రీ ప్రగడకోటయ్య ప్రసంగిస్తూ యిలా అన్నారు:

ఇప్పటి కర్కడి పనిచేస్తున్న చేనేత సహకారసంఘాలలో చేరివున్న చేనేతపారిశ్రామికులకు పూర్తి పని దొరపలేని కారణంగా చేనేత సహకార ద్యమంపట్ల చేనేత పారిశ్రామికులకు గల విశ్వాసము సన్నగిల్లి పోతున్నది. అందువల్ల చేనేత సహకార సంఘాలలో చేరివున్న చేనేత పారిశ్రామికులకు సంవత్సరం పొడవునా పని కల్పించటానికవసరమైన వసతులను ముందుగా కల్పించాలి. ప్రణాళిక పేరుతో చేనేత పరిశ్రమాభివృద్ధి కొరకని యేదో రూపములో కేంద్రప్రభుత్వాన్ని వ్యయపరుస్తూవున్నప్పటికి చేనేత పారిశ్రామికుని బ్రతుకులో అభివృద్ధి కనిపించడంలేదు. ఏటేటా చేనేతబట్టల అమ్మకంపై ఒక్కొక్కడానికి అయ్యే రాష్ట్రంలో ముట్టజెప్పుతున్న 85 లక్షల రూపాయలలో చేనేత సహకార ద్యమం బలపడటానికవసరమైన పద్ధతుల్లో ఖర్చుపెట్టాలి. చేనేత పరిశ్రమకు పెట్టుబడిని సమకూర్చుట కొరకు సహకార బ్యాంకును నెలకొల్పాలి. చేనేత పారిశ్రామికులు సమకూర్చుకొను "పొదుపు నిధి"కి సరిసమానమైన మొత్తం గ్రాంటుగా యివ్వాలి. చేనేత సహకార సంఘాలలో ప్రభుత్వం వాటాలుతీసుకోవాలి. రీజర్వు ఫండుకు సరిసమానమైన మొత్తం గ్రాంటుగా యివ్వాలి. బ్యాంకు పాలనలో రాగల నష్టము ను భరించాలి. సిబ్బంది ఖర్చులను భరించాలి. సూలు న్యాయమైన ధరలకు అందజేయటానికి సూలు మిల్లులను జాతీయం చేయాలి. చేనేతకు చీరలు, ధోవతులను కేటాయించాలి. ప్రభుత్వ వసరములకు చేనేత బట్టలను వాడాలి."

తర్వాతి చేనేత సహకార సంఘాలు క్రొత్తగా చేర్చుకొను సభ్యులకు పని దొరపడానికి పెట్టుబడిని సమకూర్చాలని రాష్ట్ర సంఘంనుండి కోర, స్వేచ్ఛగా సూలు కొనుక్కొడానికిఅవకాశంకల్పించాలని, ముందుగా రోజుల్లో నిల్వబట్టలను కొనడానికి రాష్ట్ర సంఘం పూనుకోవాలని, రిటేలును నిలుపుదల చేసి, అందువల్ల మిగిలే డబ్బుతో, చేనేత కాంగ్రెస్ కోరివున్న విధంగా వివిధ సహాయాలు చేయాలని తీర్మానాలు జరిగాయి.

గుంటూరు సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ డి. సత్యనారాయణగారి వందన సమర్పణతో సభముగిసింది.

యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలు
త్వరలో కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 15: సూరత్ ఘర్ లోబలేబీలోని పెక్కుకోట్ల యంత్రాల వ్యవసాయక్షేత్రాలు నెలకొల్పడానికివున్న ప్రతిపాదనలపై తుది నిర్ణయం జూలై నాల్గవతేదీన జరుగుతుంది. ఇందుకు నియమించిన ఉప సంఘం ఆరోజున ఇక్కడ సమావేశమై వివిధ రాష్ట్రాలు ఈ క్షేత్రాలు నెలకొల్పడానికి సూచించిన ప్రాంతాల నుంచి చెడ్డలను పరిశీలిస్తుంది.

ఇలాంటి క్షేత్రాలు రెండు నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది. రాజస్థాన్ ప్రభుత్వం 50,000 ఎకరాలను యివ్వజూపింది. అయితే నిరంతరం నీటిసదుపాయంవున్న చోటనే ఈయంత్రాల వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పుతారు. అందువల్లనే అన్నిచోట్ల వీనిని నెలకొల్పడానికి వీలుపడదు. కనకనే అయా ప్రాంతాల సమాచారం పూర్తిగా పంపమని ఆంధ్ర ప్రభుత్వాన్ని కేంద్ర సంఘం కోరింది.

వీనికి స్థలనిర్ణయం జరిగిన విమ్మట ఈ క్షేత్రాలకు పరికరాలను కేంద్రం సమకూరుస్తుంది. ఈ క్షేత్రాలకు కాశ్మీరంగా అయిదుకోట్ల రూపాయలను కేంద్ర ఆహార వ్యవసాయశాఖ కేటాయించి వుంచింది.

విశ్వవిద్యాలయ అధ్యాపకులకు శిక్షణ
ఆంధ్రతో సహా 37 మంది పాల్గొంటారట

న్యూఢిల్లీ, జూన్ 17: యువజనులకు సంబంధించి వివిధ రంగాలకు సాయపడుతూ తయారు చెయ్యడంలో 10 భారత విశ్వవిద్యాలయాల అధ్యాపకులు దాదాపు 37 మందికి శిక్షణ యివ్వనున్నారు. జూన్ 20 వ తేదీ నుంచి జూలై నాలుగవ తేదీవరకు ఉదకమండలంలోని కలలవ్ హిల్స్ లో శిక్షణ కేంద్రం నిర్వహిస్తారు.

ఆంధ్ర, మద్రాసు, మరాట్వాడా, గుజరాత్, బొంబాయి, జబల్పూర్, విక్రమ్, కలకత్తా, గోరఖ్‌పూర్, కేరళ విశ్వవిద్యాలయాల అధ్యక్షులు అక్కడ శిక్షణ పొందుతారు.

సినిమా

అధికసంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

నిజాంద్రాబాద పౌరులకు జిల్లా కాంగ్రెస్ సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు జూన్ 18: త్వరలో జరుగనున్న నగరపాలక సంఘ ఎన్నికలలో, కాంగ్రెసు అభ్యర్థులకు ఓటులేసి కాంగ్రెసుపార్టీకి అత్యధిక సంఖ్యాబలం లభించవలసి వలసిందని, నిజాంద్రాబాదులోని ఓటర్లకు జిల్లా కాంగ్రెసు సంఘం విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెసు సంఘం ప్రకటించినదేమనగా ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెసుపార్టీ నిర్వహించిన కృషులను వివరించింది. 1955-56 సంవత్సరంలో నగరపాలక సంఘం ఆదాయం రు 19 లక్షలకు ఉంటే, పురజనులపై భారం ఎక్కువ కలుగకుండా ఈ ఇప్పటికి బడ్జెట్ రు 80 లక్షలకు పెంచటం జరిగింది. లోపాలను సవరించటం ద్వారా ఈ ఆదాయం పెరిగినదనీ, పారిశుధ్యం మెరుగుపడినదనీ.

నాలాటికి పొయుచున్న రహదారి అవసరాలను తీర్చవలసి గాను, ముఖ్యమైన రహదారులు నున్నటివి నిర్మించటం జరిగింది. నగరపాలక సంఘం పథకాలు రూపొందించి అందరూ తెలుసుకోవలసిందుకు మహాత్మాగాంధీరోడ్డు సంఘాలు తమకు రోడ్డు పెంచుటకు కావలసిన భూమి ఇవ్వటానికి సిద్ధపడినట్లు తెలిపారు. ఇకనైనా ప్రతి సంవత్సరం నగరపాలక సంఘం పథకాలు రూపొందించి అందరూ తెలుసుకోవలసిందుకు "కాయ" అన్నారు.

బడుగుదేశాల ఆర్థికాభివృద్ధి

పాల్ హాఫ్‌మన్ విజ్ఞప్తి

లేక్‌సక్సెస్ (న్యూయార్క్), జూన్ 19: మనిషి ఆర్థికాభివృద్ధుల ప్రత్యేక నిధి మానేజింగ్ డైరెక్టరు పాల్ హాఫ్‌మన్ ప్రపంచంలో తీవ్రమైన అసాంతిని పోగొట్టేందుకు 1960 లో నిరుపేద దేశాలలో ఆర్థికాభివృద్ధి అధికం చేయవలసినదిగా కోరాడు.

మనిషిలో 1950 మిలియన్లు జనాభా గల మూడు ఖండాలవున్నవని న్యూయార్కు బ్యాంకు ఉద్యోగులు సంఘంలో ఉపన్యసిస్తూ పేర్కొన్నాడు.

గత మిలియన్ల ప్రజలు సంపాదనల వల్ల మంచి ప్రయోజనం ఏర్పడినట్లు. వీరి సంపాదనల లక్ష్యం చేయకపోతే ప్రపంచంలో అశాంతి అసంతృప్తులు పెరుగు "కాయ" అన్నాడు.

పి. టి. కృష్ణమాచారి పదవీ విరమణ

దేశానికి అయన చేసిన సేవకు ప్రభుత్వ ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 18: శ్రీ పి. టి. కృష్ణమాచారి ఇన్నాళ్ళ ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు పదవినుంచి విరమించుకొన్నారు. వీరు ఈ పదవిని కనీసం పదేండ్లు అయింది. దేశాభ్యుదయానికి ప్రణాళికలు తయారు చేయటం ద్వారానూ, కేంద్రప్రభుత్వానికి సహాయం చేయటం ద్వారానూ శ్రీ కృష్ణమాచారి దేశానికి చేసిన సేవను ప్రశంసిస్తూ కేంద్ర మంత్రి మండలి నేడు, ప్రత్యేక సమావేశం జరిపి, ఒక తీర్మానం చేసింది.

ప్లానింగ్ కమిషన్ సభ్యులు, సిబ్బందీ ఈ సాయంత్రం శ్రీ కృష్ణమాచారి గౌరవార్థం ఒక విందుచేశారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్రమంత్రులు, ఉన్నతోద్యోగులు మొదలైనవారు చాలామంది విందుకు హాజరైనారు. మంత్రి మండలి కార్యదర్శి శ్రీ విష్ణుసహాయ్ శ్రీ కృష్ణమాచారికి ఒక 'అబ్బురం'నూ ఆయన భార్యకు ఒక బండిగిన్నెనూ కానుకలుగా సమర్పించారు.

చైనాపట్ల అమెరికా విధానం

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలు

లండన్, జూన్ 19: ఆసియాలో అధ్యక్షుడు ఐసెన్‌హోవరు పర్యటన సందర్భంలో కమ్యూనిస్టుచైనా "రెచ్చగొట్టేధోరణిలో"కొనసాగించిన కవ్వింపుకాలపులు "బాధ్యతా రహితంగానూ," "ప్రమాదాన్ని రెచ్చిపెట్టుకొనేవిగానూ" వున్నాయని బ్రిటిషు పత్రికలు వ్యాఖ్యానించాయి.

"ఐసెన్‌హోవరు పర్యటికి నిజాయితీకల వారందరూ విచారపడతారు. ఆయనకూడా ధైర్యంగా దీనిని సహిస్తున్నారు. కాని కేవలం పొసుభూతి వల్ల పశ్చిమ రాజ్యాలకు కలిగే మేలు లేదు. తన తూర్పు ఆసియా విధానం విచ్ఛిన్నం అవుతున్న పరిస్థితులను అమెరికా ప్రభుత్వం దూరుదృష్టితో సవరించాలి" అని "డెలీ మిర్రర్" పత్రిక వ్రాసింది: "కమ్యూనిస్టు చైనాను అమెరికా గుర్తించేవరకు, అమెరికా అధ్యక్షుడుగా ఐసెన్‌హోవరు వున్నా, మరొకరు వున్నా విజ్ఞత కలిగిన ఆసియా విధానాన్ని రూపొందించలేరు" అని కూడా స్పష్టం చేసింది.

తూర్పు ఆసియాలో నెలకొనుచున్న పరిస్థితులలో బ్రిటిష్ వైఖరి ఎలా వుండగలదో చెప్పవలసినఅవసరం లేదంటూనే "డెలీ ఎక్స్‌ప్రెస్" ఇలా వ్యాఖ్యానించింది:

"అమెరికనులు మన మిత్రులు. అన్ని విధాలా వారికి మనం అండగా నిలవగలం. అమెరికా విధానాన్ని విమర్శించవచ్చు. నిరసించవచ్చు. కాని పరిస్థితి సమయం కన్పించినప్పటికీ, ఇవన్నీ అప్రధానం కావలవు."

"బాంగ్-కాంగ్ వాసులలో ఎంత బలహీనంవున్నా చైనా యుద్ధ నౌకలతో ఘర్షణకు అడ్డుపడుతుందని" "న్యూస్ క్రానికల్" పేర్కొంటూ అయితే అమెరికా మరి కొన్ని విషయాలను గురించాలని, కమ్యూనిస్టేతర ప్రపంచం నుంచి చైనాను విగాకిగా వుంచడంవల్ల ఆపేక్షాని నియంత్రణపు బాధలు తొలగవని వివరించింది.

పారిస్‌లోను, మాస్కోలోను ఐసెన్‌హోవరుమీద రష్యా ప్రధాని క్రుశ్చేవ్ నోరు పారవేసుకొనగా, కమ్యూనిస్టు చైనా కవ్వింపు కార్యాలతో కాలుదువ్విందని "డెలీ టెలిగ్రాఫ్" పత్రిక వ్యాఖ్యానించింది. ఇలాంటి చెడిరింపులను, ఉద్రిక్తపరిస్థితులు కార్యాలనుగురించి మాటాడుచూ విమాన ప్రయాణాలను దర్శించినంత క్షేమంగా భద్రతాసంఘం దర్శించాలన్నది.

కేంద్ర రెవిన్యూశాఖ అధ్యక్షులు శ్రీ ఇ. ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షతన మొన్న 14-వ సెంట్రల్ ఎక్సైజు కమిషనర్ల జట్టు కార్యక్రమం జరిగింది. శ్రీ కృష్ణమూర్తి బహుమతులు పంచిపెట్టారు.

పని చూపగల పరిశ్రమలవసరం

అజ్జరం 'మెటల్ వర్క్స్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీ అల్లూరి వివరణ

తణుకు, జూన్ 17: మన పదుపులు పట్నాల పదుపులు అయినంతమాత్రం విచారంగా వుంది. అయితే ఉద్యోగం చేయడానికి, పనిచేయడానికి సిద్ధపడే విద్యావంతులు సిద్ధంగా వున్నారు. ఇక వారికి పనిమాత్రం పారిశ్రామిక పేటలు, పరిశ్రమలు మనకు కావాలి" అంటూ పట్టిసీమ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న సాయంకాలం పెరవలి వద్ద అజ్జరం మెటల్ వర్క్స్ అండ్ రోలింగ్ కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

విదేశాలలో ఏదో సాంకేతిక విద్య చదివిన విద్యావేత్తలు వివిధ పరిశ్రమలలోకి వెడతారని, ప్రభుత్వంలో పని చేసే వారికోసం కాలేజీ జరుగుతుందని ఇక మన దేశంలో "ఉద్యోగాలపేట" అంటారికి తెలిసిందేనని కూడా ఆయన అన్నారు.

సభా ప్రారంభానికి ముందు మంత్రిని సేత్ తాళములతో కాగా సంచారో ఊరేగించి సభాస్థలికి తీసుకు వచ్చారు. స్థానిక కాసవ సభ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ అధ్యక్షుడు అధ్యక్షతన పూర్వంనుండి అజ్జరం ఇత్తడి పరిశ్రమకు నిలయమనీ, నేడు ఆధునికంగా ఇత్తడి, రాగి కరగించి రేకులు తీసే పరిశ్రమను ఇక్కడ నేలకొల్పడం చాలా సంతోషమన్నారు. ఇంకా ఆధునిక పద్ధతులతో తక్కువ ఉత్పత్తి ఖర్చులతో, కాణ్యమైన సరకు సరఫరా చేసే మార్కెటులో పేరు ప్రతిష్టలు అర్జించాలని, సంస్థ దినదినాభివృద్ధిగా జయం పొందాలనీ ఆశిస్తున్నట్లు చెప్పారు.

మంత్రికి, అధ్యక్షులకు సంస్థ యజమానులు పెసుమర్తి నరసింహరాజు గారు పూలమాలలు సమర్పించి స్వాగత పత్రం యిచ్చారు. పెరవలి పంచాయతీ అధ్యక్షులు తమ సన్మానపత్రంలో కాల్వపైన వంతెన వెడల్పు చేయాలని కోరారు.

పిమ్మట మంత్రి శ్రీ అల్లూరి తమ ప్రసంగంలో ఈ కర్మాగారం స్థాపకులు శ్రీ సరసింహరాజును, సభాధ్యక్షులు ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శ్రీ హరిశ్చంద్రప్రసాద్‌ని ప్రశంసించారు. చిన్నతనంలోనే విదేశాలు తిరిగి వివిధ పరిశ్రమలుచూచి, వాటిని తణుకులో స్థాపించి విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌ను "ఇండస్ట్రియల్ రైజింగ్ స్టార్" అన్నారు. ఈ ఇత్తడి, రాగి కరగించి రేకులుతీసే పరిశ్రమలో ఇంకా ఆధునికమైన పద్ధతులు చేపట్టి ముందుకుసాగాలి. ఈ మధ్య నేను విదేశాలు తిరిగినప్పుడు తూర్పు జర్మనీలో వ్యవసాయం చూచాను. అక్కడ కోతకోయడం, నూర్చడం, ఒకవైపున బస్తాలలోకి ధాన్యం ఎత్తడం, రెండోపెడ. గడ్డివేసుకుంటూ ట్రాక్టరు లాంటిది మూడు రు 500 ఎకరాలు పని పూర్తి చెయ్యడం తిరిగి ఆ ట్రాక్టరులాంటి మెషిన్ ఆ బస్తాలన్నీ తనకి తానుగా లెక్కతీసుకోవడం అవి గోడౌనుకు వెళ్ళడం, తిరిగి గడ్డంతా లాక్కుని తేలికగా కత్తిరించి గోడౌనుకు చేర్చడం యంత్ర సహాయంతో జరుగుతూంటే రైతుకుటుంబంనుండి వచ్చిన నాకు ఆశ్చర్యమైపోయింది. ఇదంతా ఒక్కమనిషి ఆ ట్రాక్టరు నడిపేవానితో పూర్తయిపోయింది. పొలంగట్టున రైతు భార్య బిడ్డకి పుచ్చుకొని కూచివున్నారు. మానవ పరిశ్రమ ఎంతగా యంత్రసహాయంతో జరుగుతోందో చూడాలిగాని చెప్పటానికి మాటలు చాలవు. వ్యవసాయము పరిశ్రమలు చూడాలంటే స్విట్జర్లండులో చూడాలి. అక్కడ ఎడ్లను, ఆవులను దూడలను వ్యవసాయమునకు ఉపయోగించరు. పాడికి మానవునికి మాత్రమే. వ్యవసాయ మంతా యంత్రములతోనే"

మానవప్రణాళికలో పరిశ్రమలు అభివృద్ధిచేయాలని మన ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తున్నది. దీనికి అందరి సహకారం కావాలి. మానవచరిత్ర అంతా ప్రకృతిపై మానవుడు సాధించిన విజయాలతో నిండివుంది. గతంకంటె కాలాభివృద్ధి కలదు తున్నది. ఇంకా ముందుకు రావాలి. మన ఆశయాలన్నీ రాజకీయపార్టీలవలే గ్రీడంగారాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేయాలని తీర్మానించారు. ప్రజలకు ఇంత తిండి పెట్టాలంటే పారిశ్రామికంగా ముందుకు పోవాలి." అని మంత్రి శ్రీ అల్లూరి ప్రసంగం ముగించారు.

శ్రీ యర్రమల్లి నరసింహారావుగారు శ్రీ అల్లూరిని శ్రీ హరిశ్చంద్రప్రసాద్‌ను పరిచయంచేశారు. శ్రీ అల్లూరి కాపీనీడు గారు ఆశీస్సులిచ్చారు. శ్రీ కలిదిండి సత్యనారాయణరాజు అభివందనాలతో సభ ముగిసింది. (స్వ. వి)

తటస్థ దేశాల అధినేతలసభ

ఇది సమయంకాదని టిటో, నాసర్‌ల భావన

బెల్గ్రేడ్, జూన్ 17: తటస్థరాజ్యాల అధినేతలసభకు ఇది సమయంకాదని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ అభిప్రాయపడినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

వీరు తమ నిర్ణయాన్ని యుగోస్లావియాలోని భారతరాయబారి శ్రీ అలియావర్ జంగ్‌కు మంగళవారంనాడే తెల్పినట్లుకూడా అవర్గాలే వెల్లడించినవి.

'నెషనల్ రబ్బర్' మాన్యుఫాక్చరర్సు లిమిటెడ్

కలకత్తా, జూన్ 17: 1959 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరాలకు డైరెక్టర్ల నివేదికద్వారా కంపెనీ కార్యకలాపాలు విస్తృతమై అన్ని రకాల వృద్ధి పెరిగినట్లు తెలిస్తోంది. సైకిల్ ట్యూబుల వృద్ధి అభివృద్ధికార్యక్రమం 1960 లో పూర్తికాగలదని నివేదికలో డైరెక్టర్లు తెలియజేశారు. కంపెనీ వ్యాపారం 28% పెరిగింది, నికరలాభము రు. 7,47,045 లు.

భరతఖండానికి ఉత్తరాది తాకిడి

పాక్ అధ్యక్షుని వాదన: కాశ్మీర్ వివాదం ప్రాధాన్యత

న్యూఢిల్లీ, జూన్ 18: భారత, పాకిస్తాన్‌లు తమ సమస్యలను పరిష్కరించుకోనంతవరకు "ఉత్తరాదినుంచి తాకిడి" వాచ్చుకోవడం తప్పదనని పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ భావిస్తున్నారు.

"ఫారిన్ ఎఫైర్స్" అనే ప్రసిద్ధ త్రైమాసిక పత్రికలో అయూబ్‌ఖాన్ ఒక వ్యాసం వ్రాస్తూ ఇలా అన్నారు:

"కాశ్మీర్ విషయాలలో మేము భారతదేశంతో కొంతవరకు సమాధానికి రాగలిగాము. కాని కాశ్మీర్ సమస్య యథాతథంగా వుంది. మన సమస్యను న్యాయ్యం, శాంతియుత దృష్టితో పరిష్కరించడానికి ముందుకుపోవడం విషయంలో భారత నాయకత్వంలో కొంత తటపటాయింపు కొనసాగుతున్నది. ఇరుగు పొరుగు దేశాలమధ్య ఇలాంటి ఎడతెగని వివాదం వుండడం ప్రమాదకరమనేది వారు గుర్తించినట్టు కనిపించడంలేదు.

"భారత పాకిస్తాన్‌లు మిత్రులుగా జీవించడానికి అవసరం, అవకాశం వుందనే నేను భావిస్తున్నాను. ఒకవేళ ఉత్తమమైన స్నేహితులుగా వుండలేకపోయినప్పటికీ, పరస్పరం సమంజసమైన మానవతతో కూడిన, ఇరుగు పొరుగు సంబంధాలను కలిగివుండవచ్చు. మాకు సంబంధించినంతవరకు ఇందుకోసమే ప్రయత్నిస్తున్నాం. కాని అవతలనుంచి దీనికి తగిన సుముఖత కూడనలుపలేదు, అయినా నేను నిరాశ చెందడంలేదు. ఏదో ఒకనాటికి భారత దేశానికి వాస్తవిక దృష్టి అలవడగలదనే ఆశనాకు వుంది.

"యుద్ధం, యుద్ధతంత్రి విద్యార్థిగా, ఉత్తరాదినుంచి హిందూ మహాసముద్రంవైపుకు వున్న తాకిడిని నేను స్పష్టంగా చూడగలుగుతున్నాను. భారత పాకిస్తాన్‌లు తగాదా పడుతూ వుంటే ఈ తాకిడి నురింతగా హెచ్చుతుంది. అలాకాక, మా సమస్యలను పరిష్కరించుకొని, మా సైన్యాలను ఈశాన్యమున్నట్టుగా పరస్పరం మోహరించుకొని కాక, బయటినుంచి వచ్చేతాకిడి వైపుకు వ్యూహంపన్ని వుంచినప్పుడు ఈ ఖండపు పాతిచరిత్ర తగాలతోనీలవున్నప్పుడు, ఎవ్వరో ఒకరు పరాయివారిని రమ్మని ఆహ్వానించే చరిత్ర - పునరావృతం కాకుండా నిరోధించవచ్చు."

రిపబ్లిక్ దినోత్సవాల అలంకరణ శకటాలు

నమూనాలకు బహుమతులు: రక్షణశాఖ ప్రకటన

హైదరాబాద్, జూన్ 19: 1961 రిపబ్లిక్‌దినం సందర్భంలో కొత్త ఢిల్లీలో జరిగే సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొనబోయే అలంకరణ శకటాల నమూనాలను కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖకు పంపవలసివున్నాయి. ఈ నమూనాలకు బహుమతులు ఇవ్వబడతాయి. ప్రథమ బహుమతి రు. 1000 లు. ద్వితీయ బహుమతి రు 250 లు. ఈ శాఖకే ఆధీనంలోనున్న ఇతర నమూనాలకు మరో ఒక్కొక్కదానికి రు 50లు చొప్పున అవసర బహుమతులు కొన్ని ఇస్తారు.

నమూనా పురాణ విషయంగానుండి తుండాలన్న నిబంధన లేదు. అయితే భారతీయ జీవనాన్ని సంస్కృతిని విశదీకరించేలా వుండాలి. ఇంకా పాటే ఆ నమూనా విషయ ఒక ఉపన్యాసాన్ని చేసి దీనికిగా తుంటే మంచిదని చెప్పారు.

ఈ నమూనా ఒక స్కెచ్ రూపంలో, అంటే గ్రాఫంగానూ కొలతలు తెలియగా గాని, అంగుళాలలో 24" × 15" పైబడు కక్షణం కాకుండాలి. దీనితోపాటు ఈ నమూనా కొనుగోలున్న భావాన్ని వివరిస్తూ ఇంగ్లీషులోగాని లేక హిందీలోగాని ఒక నోటును పొందుపరచాలి. అలంకరణ శకటాన్ని నిర్మించినపుడు - (మూడు రోజాల పాడలలో సుమారు 25 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు, క్రిందనుంచి 12 అడుగుల ఎత్తుండాలి. ఇది ట్రాలర్ మీద ఎక్కించబడుతుంది)- ఇది యేరకంగా వుంటుందో స్పష్టంగా తెలిసేట్టు వుండాలి. అంతేగాక, దీని తోపాటే శకటం నిర్మించటానికి తీసుకోబడిన ముఖ్యాంశాలు కూడ వివరించి వలసాలి.

నమూనాలు, జూలై 30 వ తేదీ అండర్ సెక్రెటరీ, డి-(ఉత్సవాలు)- రక్షణశాఖ, కేంద్రప్రభుత్వం, కొత్తఢిల్లీ చిరునామాకు అందాలి.

రక్షణశాఖచే నియమించబడిన కమిటీ నమూనాలలో ఉత్తమమైన వాటిని ఎన్నుకుంటుంది. వచ్చిన నమూనాలు లేదా కనీస ప్రమాణం కలిగిలేవని అభిప్రాయపడితే ఎవరికీ బహుమానాలు ఇవ్వకుండా వుంటే అధికారం కమిటీకి వుంది.

హైద్రాబాద్ వార్తలు

హైదరాబాద్, జూన్ 18: ప్రభుత్వ ఉద్యానవనముల మిని యోగము మరు ప్రభుత్వ పుష్పాలు, ప్రభుత్వంవారి పోర్టాబాంత్ జరిగే పుష్పాలకే గాక మునిసిపలు కార్యక్రమాన్ని గుర్తించబడిన సాంఘిక సేవాసంస్థలు, వైజ్ఞానిక సంస్థలకు పరిమితంచేయాలని ప్రభుత్వము వారు ఆదేశించారు.

విశేషకర్తిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. వి. సత్యాకేశర్‌ను శ్రీ అర్థర్ రహమాన్‌లను రాష్ట్ర యువజన సంక్షేమ మండలి సభ్యులుగా నియమించారు. ప్రభుత్వ వారాల్ పువులం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ముహమ్మద్ అజాంను ఉన్నత పాఠశాల యువజన సంక్షేమ సంఘం సభ్యులుగా నియమించారు.

ఆంధ్రప్రదేశ్ భవనాల కంట్రోలు చట్టము ఏప్రిల్ 21 నుండి అమలుకు వచ్చినట్లు ప్రభుత్వమువారు ప్రకటించారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములకు వర్తించే ఈ చట్టము ననుసరించి ఇళ్లు ఖాళీఅయిన పదిరోజుల్లోగా అనిమయాన్ని ఇంటి యజమాని నిర్ణీత అధికారికి తెలియజేయవలసి వుంది.

హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి 1960 మే నెలలో 25889 మంది పాఠకులు వచ్చారు. 18849 పుస్తకాలు జారీచేయబడినవి. ఈ నెలలో నమోదైన సభ్యుల సంఖ్య 1510. జారీ చేయబడిన పుస్తకాలు 5507. కాలం దాటినవి 4442 మంది పాఠకులు వచ్చారు. 5415 పుస్తకాలు జారీచేయబడినవి.

* * *

ఆంధ్రప్రదేశ్ శాస్త్రి రోడు రచనా కార్యక్రమము వైద్యుల్ పాండిత్య బహుమతి సంఘం, హైదరాబాదు కార్యక్రమాలు పట్టణంలోని పలుచోట్ల జరుగుతాయి. ప్రియంవదలు ఎం. పి. జాకి పి. పి. చార్లెస్‌గారలు ఈ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వానికి పతినెల 50 వేల హిందీలేఖలు

న్యూఢిల్లీ, జూన్ 19: ప్రతినెల 50,000 మేరకు హిందీలో వ్రాయబడిన లేఖలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినవని సమాచారశాఖ పేర్కొన్నది.

అందులో ఎక్కువగా రవాణా, ఇన్సూరెన్సు--బ్రాంచ్ కార్యాలయం, కస్టమ్స్ నిర్మాణ మంత్రిత్వ శాఖలకు వ్రాయబడినవేళ్లే.

పూర్వమైనంతవరకు హిందీ లో వ్రాసిన వ్రాయలకు హిందీలోనే జవాబులు వ్రాయడం జరుగుతుంది. కొన్ని మంత్రిత్వశాఖల్లో కేంద్రప్రభుత్వ ఉద్యోగులు అర్థం కాక కష్టపడే మంత్రిత్వశాఖలు హిందీ తెలిసిన వారిని నియోగిస్తారు.

శ్రీ సీతారామ యాత్ర స్పెషల్ సర్వీస్

తిరుపతి — చిత్తూరుజిల్లా

4-7-60 తేదీన సంపూర్ణ రామేశ్వర యాత్ర

కాశీవిశ్వేశ్వరం, భువనేశ్వరి, కన్యాకుమారి, మధుర మధ్యగా 47 క్షేత్రములు, రెండుపూటల భోజనము, స్నానపానాదులకు కావలసిన సౌకర్యములు, కిక్కిరిసిన థర్డ్ క్లాసులో సహా టికెట్టు 1-కి రు. 125/-లు మాత్రమే.

వివరములకు: వి. యస్. కొండ, బి. ఏ., తిరుపతి, చిత్తూరు జిల్లా

స్వచ్ఛమయిన మిఠాయిలు, హాయిగా, కమ్మగా, తృప్తిగా తినుటకు

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥

(స్థాపితం: 1911 డిసెంబరు)

ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల పెద్దది.

హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధీ రోడ్, ఫోర్ట్, బొంబాయి-1.

	రు.
అమ్మకంలో మూలధనం	6,30,00,000
రక్షణనిధి నగదు	5,77,30,000
పెట్టుబడిన నగదు	3,15,00,000
రిజర్వు ఫండ్, ఇతర రిజర్వులు 31-12-1959 నాటికి	4,05,83,129
డిపాజిట్లు	1,80,63,64,411

డైరెక్టర్లు:

శ్రీ సర్ హోమి మోదీ కే. బి. ఇ. (చైర్మెన్)
శ్రీ సర్దార్ జి హార్మస్‌జీ జాదా (వైస్ చైర్మెన్)
శ్రీ దరంపే మూర్‌దాస్ బటాన్
శ్రీ సి. పి. జాదియా, శ్రీ చిమన్‌లాల్ జాపాలాల్ పరేఖ్
శ్రీ ఫ్రాంరోజ్ కె గజ్‌దార్
సర్ జంషెడ్‌జీ జీజీభాయ్ (బారెనెట్)
హిస్ హైనెస్ సర్ జీవాజీరావు సూదర్‌శాలు సింధియా, జి. సి. ఎస్. ఐ., జి. సి. ఐ. ఇ.,
శ్రీ జయకృష్ణ హరివల్లభదాస్
శ్రీ పియవాక్స్ సోరాబ్జీ జంబుసర్.

159, హుంటర్‌రోడ్, మద్రాసు-2 నందలి మా అతిథి బిల్డింగ్స్ బ్రాంచీలో సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.

ఇండియా, పాకిస్తాన్, బర్మాలలోని ప్రధాన వ్యాపార కేంద్రము లన్నింటిలో బ్రాంచీలు, సే ఆఫీసులు గలవు.

లండన్ బ్రాంచి: 159, ఫెన్ చర్చిస్ట్రీట్, లండన్, ఇ. సి. 3.

న్యూయార్కు ఏజెంట్లు: మార్గన్ గారంటీ ట్రస్టు కంపెనీ, న్యూయార్క్, జేసీ మన్‌హాటన్ బ్యాంకు.

ఎన్. కే. కరంజియా జనరల్ మేనేజరు.

SISTAB. CB 14

భారత ప్రభుత్వం వారి

బహుమతి బాండ్లు

కొనండి

1960 జూన్ 30వ తేదీ వరకు అమ్మిన బాండ్లను 1-9-1960వ తేదీన జరిగే మొదటి కలుపులో చేర్చుతారు.

19 కలుపులలోను బహుమతులు పొందడానికి అవకాశం తీసుకోండి. వెంటనే బహుమతి బాండ్లు కొనండి.

ఈ బాండ్లు అమ్మే దగ్గరలోని పోస్టాఫీసులలో అడిగితే పూర్తి వివరాలు లభిస్తాయి

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA 60/1959

గంటల పంచాంగం

కార్యక్రమాలు సం॥ జ్యేష్ఠ బహుళ త్రయోదశి 1960 సం॥ జూన్ 21 మంగళవారం సూ॥ ప్రమాదం తె. 4-8 వృత్తిక తా. 10-16 మ. వర్జ్యం 9.26 ల 11-6 మ. దు॥ దుర్ముహూర్తం జూన్ 22 బుధవారం సూ॥ దుర్ముహూర్తం పూర్తి రోహిణి తా. 12-60 మ వర్జ్యం 8-46 ల 5-31 ఉదు.

ఆంధ్రపత్రిక

ఒంటి లేయని నొకరించిన
కవకవ యుక్తియును తన మనంబున కగు దా
పొందుంక మది నీయమనికి
మాంతుడును పరమధర్మవచనము నెల్లన్
(మహాకవికవు)

కార్యనిర్వాహక సం॥ జ్యేష్ఠ బహుళ త్రయోదశి
మంగళవారం

ఆఫ్రికా సమస్యలు

ఆఫ్రికాలోని స్వతంత్ర రాజ్యాలు తిరిగి రెండోసారి ఆడిస్ అబాబాలో సమావేశమై కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు చేసున్నవి. ఈ రాజ్యాల మొదటి సమావేశం సహారాలో ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షలకు ముందు జరిగింది. అప్పుడు ప్రధానమైన సమస్య అణ్వస్త్ర పరీక్షలను గురించినదిగనుక ఆఫ్రికా రాజ్యాల సమస్యలు అప్పటిలో పెద్దగా చర్చకు రాలేదు. ఇప్పుడు ఈసభ అటువంటిలోపం లేకుండా సాగిపోయింది.

ఈసభలో సాగుతున్న చర్చలను, జరుగుతున్న నిర్ణయాలను పరిశీలిస్తే ఈస్వతంత్ర రాజ్యాలు పలువిధంగా పరిస్థితులను అవగాహనచేసుకొని సంయమనంతో, విజ్ఞతతో, వివేకంతో వ్యవహరిస్తున్నదితెలుస్తుంది. కాత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాయించుకున్న రాజ్యాలే ఈ సభలో అధికంగా పాల్గొన్నా ఆరాజ్యాల ప్రతినిధుల మనఃపరిణతి సమస్థితిలో వుంది తీవ్ర ధోరణులకు దిగక సామరస్యమార్గంలో సర్వ సమస్యలను పరిష్కరించుకోవాలనే పట్టుదలను వ్యక్తం చేయడం సంతోషించదగిన విషయం అవుతున్నది.

ఆఫ్రికా ఖండం అనగానే అనేక సమస్యలు కళ్లముందు ఆడడం సహజం. దక్షిణ ఆఫ్రికాలో జాత్యహంకారం, అల్జీరియాలో స్వాతంత్ర్య పోరాటం, ఫ్రెంచి, బ్రిటిష్, డచ్చి, పోర్చుగీసు వలస రాజ్యాలలో ప్రవర్తిల్లుతున్న సమస్యలు, ఈఅన్నింటికి మించి ఆఫ్రికా రాజ్యాల అర్థికాభ్యుదయాన్ని గురించిన సమస్యలు, ఇవి పరిష్కారం కావడానికి అనుసరించవలసిన విధానాలు ఇన్నిఉన్నవి. ఇప్పుడు ఈ సభలో అధికులు ఆఫ్రికా రాజ్యాలు స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించ వలసివున్న అవసరాన్ని గుర్తించడము, ఆ విధాన నిర్ణయంలో భారతదేశాన్ని ఆదర్శంగా గ్రహించబూనుకొనడం మెచ్చుకోదగిన విషయంగా వున్నది. అయితే ఈనిర్ణయాన్ని చేసుకొనడము వేరు కాని దాన్ని అనుసరించడము అంత తేలిక పనికాదు. ఇందుకు అగ్ర రాజ్యాల తోడ్పాటు, సహకార వ్యయం అవసరం అవుతున్నవి. ఇప్పటివ్వడు వారు కూడా ఈ స్వతంత్ర తటస్థ విధానంలోని అర్థాన్ని, ఔచిత్యాన్ని గుర్తించలేకపోతున్నారు. కనుక ఈ విషయంలో కొంత ధైర్యం వహించి వ్యవహరించడానికి ఆ రాజ్యాలకు అవకాశం చిక్కుతున్నది. ఐనా అగ్రరాజ్యాలు కొనబలుకుకొని కాకగాన్నగం అవుతున్న రాజ్యాలను విజయీయ కూటములలోనికి లాగక ఆ రాజ్యాల అర్థికాభ్యుదయానికి మాత్రం సహాయాన్ని చేయగల్గితే ప్రపంచం ఒక ఊర్పు తీసుకుంటుంది.

ఈ సందర్భంలో అల్జీరియా వ్యవహారాన్ని గూర్చి ప్రస్తావించడం అవసరం అవుతుంది. అల్జీరియా విషయంలో నేమి, తక్కిన ఫ్రెంచి వలసల విషయంలో నేమి జనరల్ డీగాల్ ప్రకటించిన విధానం విఫలం అయింది. అది అట్లా విఫలం కావడానికి కారణాలు ఆ విధానంలోనే వున్నవి. స్వతంత్రంకాని స్వాతంత్ర్యాన్ని ఇస్తామనడం వల్ల జాతీయవాదం సంతృప్తి పొందదు. తాత్కాలికంగా సంతృప్తిని పొందినట్లు కన్పించినా తిరిగి అది అగ్నిపర్వతాన్ని పోలి బద్దలవుతుంది. ఇప్పుడు ఫ్రెంచి వలసలలో అదే పని జరుగుతున్నది. ఈ విషయాన్ని ఫ్రాన్సు ఎంత త్వరగా గుర్తిస్తే, ప్రపంచానికి ఫ్రాన్సుకు గూడా అంత మంచి జరుగుతుంది. ఈ విషయంలో ఆఫ్రికానాయకులు ఎంత సంయమనంతో వ్యవహరిస్తున్నారో ఆడిస్ అబాబా సభలో వ్యక్తం అయింది. అల్జీరియా భవిష్యత్తును గురించి జూన్ 14-న జనరల్ డీగాల్ చేసిన క్రొత్త సూచనలలో నిజం ఆలోచిస్తే క్రొత్త ఏమీ లేకపోయినా స్వతంత్రఆఫ్రికా ప్రతినిధులు అల్జీరియా నాయకులను ఫ్రాన్సుతో మంతనాలకు దిగజానికి ఒప్పించే పూనిక వహిస్తున్నారు. ఈ పరిస్థితులలో ఫ్రెంచి ప్రభుత్వం కాలగతిని గమనించి వ్యవహరించగల్గితే సర్వం శుభోత్కరంగా పరిణమిస్తుంది. కాని ఫ్రాన్సు అట్లా వ్యవహరించగలదా అనే ప్రశ్నకు ఇంతవరకు సడిచిన చరిత్రనుబట్టిచూస్తే సరియైన, స్పష్టమైన ప్రత్యుత్తరం లభించడం కష్టం అవుతున్నది. ఫ్రాన్సు నాయకులు కనీసం, బ్రిటన్ తన వలసల పట్ల అనుసరిస్తున్న విధానాన్నైనా అనుసరించ గల్గితే అక్కడికి అంతా సంతోషించగల పరిస్థితి ఏర్పడినట్లవుతుంది.

ఆఫ్రికా సమస్యలలో అతి క్లిష్టమైన సమస్య దక్షిణ ఆఫ్రికాసమస్య. ఇది ఎట్లా తేలుతుందో ఎవ్వరూ చెప్పలేరు. అధికారంలో వున్నవారు శ్వేతజాతి ఆధిపత్యం వుండవలసిందే నంటున్నారు; అందులోను పరమ మొండిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు వారిని బహిష్కరించినంత మాత్రంచేత, వారివస్తువులను బహిష్కరించినంత మాత్రంచేత ఏమి జరుగుతుంది? ఒకప్పుడు స్పెయిన్ విషయంలోనూ ప్రపంచ రాజ్యాలు ఇట్లాగే వ్యవహరించినవి. కాని అందువల్ల కల్గిన ఫలితం ఏమిటి? ఇప్పుడు దక్షిణ ఆఫ్రికా విషయంలోగూడా అంతే. ఇటువంటి విషయాలలో పాతపద్ధతులను అనుసరించి లాభంలేదు. క్రొత్తపద్ధతులను ఆలోచించవలసి వుంటుంది. అయితే ఆదేశం అనుసరిస్తున్న విధానాలను, అంతరంగిక సమస్యలను పరిష్కరించి, వ్యవహారాలను సరిదిద్దుకొని, పక్కనున్న రాజ్యాలు వున్నంతకాలం ఎవరు ఎటువంటి సంచి ఏమనిచేసినా అదికృతార్థంకాదు. కాబట్టి దక్షిణ ఆఫ్రికాలో అంతరంగికమైన జాతీయతత్వమును అన్ని విధాలుగాను బలపరచడం ఒక్కటే మార్గంగా కన్పిస్తున్నది. అందుకు ఒక్క ఆఫ్రికా రాజ్యాలేగాక ఆసియా రాజ్యాలుకూడా పూనికవహించ వలసివుంటుంది.

ప్రపంచ శాంతికోసమే విదేశస్థావరాలు: ఐక్ వ్యాఖ్య

స్థానిక ప్రజలకు అవి బాధకరమని ఒప్పుకోలు: సియోల్‌లో ఘన స్వాగతం

సియోల్, జూన్ 19: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ హెలికాప్టరుపై ఒకినావామీదుగా దక్షిణ కొరియా రాజధాని సియోల్ వచ్చినప్పుడు 10 లక్షలమందికిపైగా ప్రజలు ఘనంగా స్వాగతమిచ్చారు.

పూర్వపు జపాన్ దీవి, ప్రస్తుతం పసిఫిక్‌లో అమెరికా ప్రధాన స్థావరమూ అయిన ఒకినావాలో ఆయన ప్రసంగిస్తూ అమెరికాకు ఇట్టి స్థావరాలు వుండడం స్థానికులకు చాలా బాధాకరమన్న విషయం నిజమేకాని ప్రపంచశాంతి రక్షణకోసం కాము పాటుపడుతున్న విషయం గమనించవలెనని కోరారు.

ఒకినావాలో 3000 మంది ప్రజలు ఐక్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు. "మిమ్ములను మీలువలేదండీ" అనే నినాదాలుగల అట్టలు చేతబట్టుకొని వున్నారు. ఒకినావాను జపాన్‌కు ఇచ్చివేయాలి అనే నినాదాలు ప్రదర్శనలో చేశారు. మరికొందరు ఐక్‌కు స్వాగతం చెప్పే బోర్డులు చేతబట్టివున్నారు. ప్రదర్శకులు ఐక్ కారును కొన్ని మార్లా లలో పోకుండా అటకాయించారు.

స్థానిక శాసనసభ్యులతో ఐక్ ముచ్చటించారు.

శ్రీ ఐసెన్‌హోవర్ ఒకినావాలో రెండుగంటలలోనూ రెండుగంటలలోనూ మాత్రమే వుండేసియోల్‌లో బయలుదేరారు.

ఫార్మోజాలో కమ్యూనిస్టుల శతఘ్నుల వీడ్కోలు

పేటిక్యుడయం అరుగంటలకు ఫార్మోజానుంచి అమెరికా అధ్యక్షుడు బయలుదేరినప్పుడు నిరసన సూచనగా కమ్యూనిస్టులైనానుంచి కోమింటాంగ్‌పై శతఘ్నులు ప్రేల్చబడినవి. ఫార్మోజాలో ఐక్ అడుగు పెట్టినప్పుడు కూడా కమ్యూనిస్టులు ఇదేవిధమైన "స్వాగతం" చెప్పారు.

చాంగ్‌కైషేక్, శ్రీ ఐసెన్‌హోవర్ సమష్టిగా ఒక ప్రకటన చేస్తూ "కమ్యూనిస్టు చైనా శతఘ్నుల దళాలు తీరదీవులను రాత్రుపగలూ విధ్వంసం చెయ్యడం, ప్రజలను వధించడం" ఖండించారు.

రక్షణ వ్యవహారాలలో అమెరికా, కోమింటాంగ్‌లు పరస్పరం సహకరించగలవని విశదపరిచారు. ఫార్మోజా ఆర్థికాభివృద్ధికి అమెరికా సహాయపడగలదని శ్రీ ఐసెన్‌హోవర్ హామీఇచ్చారు.

సియోల్ స్వాగత విశేషాలు

సియోల్‌లో ఐక్‌కు యిచ్చిన స్వాగతం దక్షిణ కొరియా చరిత్రలో అపూర్వమైనది. ఐక్ కారును ప్రజాబాహుళ్యం చుట్టుముట్టింది. ఆయనను దీపాలపంట దగ్గరగా చూడాలనే ఆత్రంలో జనం తొక్కిసలాట వ్యవహరించారు.

విమానాశ్రయంనుంచి ఐక్‌తోపాటు ఆయన కారులో కాత్కాలిక ప్రధాని శ్రీ హుచాంగ్ ప్రయాణించారు. జనసమూహం మరి ఎక్కువైనచోట్ల కారు నత్తనుల్లనడక నడిచింది. మరికొన్నిచోట్ల ఉత్సాహభరితులైన ప్రజలు రోడ్డుకు అడ్డంగా నిలచి ఐక్‌నుచూడాలి అని నినాదాలు చెయ్యగా కారును నిలిపారు కూడా. సిటీహాల్ వద్దగుంపు చెప్పలేనంతగా వుండేసరికి పరేడుమార్గంలో కారును పోనిచ్చారు. జనం చెప్పరాని ఎట్టి అల్లరిచెయ్యలేదు.

ఉత్తర కొరియాలో నిరసన ప్రదర్శనలు

2 లక్షలమంది పాల్గొన్నారట

పెకింగ్, జూన్ 18: దక్షిణ కొరియాను అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సందర్శించడంపట్ల నిరసనగా నేడు, శనివారాలలో ఉత్తర కొరియా అంతటా ప్రదర్శనలు జరిగినట్లు నడపైనా వార్తాసంస్థ ప్రకటించింది.

రెండులక్షలమందికిపైగా ఈప్రదర్శనలలో పాల్గొన్నారట.

ఆంధ్ర విశ్వ విద్యాలయం

ఎం. ఎస్ సి. డిగ్రీ పరీక్ష ఫలితాలు

వాల్తేరు, జూన్ 20: ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఈనెలలో జరిగిన ఎం. ఎస్‌సి. (సూపీరియర్ థియరీ) డిగ్రీ పరీక్షలలో విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల విద్యార్థులు కృతార్థులయ్యారు.

నెంబర్లు

క్రమాంక శ్రేణి: 512 514 518 521 528 534 540.

వ్యక్తిగత శ్రేణి: 515 516 517 519 520 523 526 527 529 560.

ప్రపంచ విత్తనాల ఉద్యమం

రాష్ట్రప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 19: ఆహార, వ్యవసాయసంస్థ అధ్వర్యంలోనిండ 1961 సంవత్సరాన్ని ప్రపంచ విత్తనాల సంవత్సరంగా వ్యవహరించటానికి నిర్ణయించబడింది. ప్రపంచమంతటా రైతులు మేలిరకంవి త్తనాలవాడకాన్ని పెంపొందించేలా, అంతర్జాతీయ విత్తనాల ఉద్యమాన్ని పెంపొందించటానికికూడ నిర్ణయం జరిగింది. పెనంస్థలో సభ్యత్వం కలిగిన భారతప్రభుత్వంతో ఉద్యమంలో పాల్గొనటానికి నిర్ణయించుకుంది. దాని ప్రకారం మనదేశంలో ఉద్యమాన్ని నిర్వహించటానికి ఒక జాతీయ విత్తనాల ఉద్యమ సంఘాన్ని యేర్పరచింది. ఈ సందర్భంలోఆంధ్రప్రదేశ్‌లోచేపట్టవలసిన కార్యక్రమాన్ని సమన్వయించకలించటానికి రాష్ట్రప్రభుత్వం దీనికు సంబంధించిన అధికారులు అనధికారులతో రాష్ట్ర విత్తనాల ఉద్యమ సంఘాన్ని నెలకొల్పింది.

1. వ్యవసాయ శాఖ డైరెక్టరు, హైదరాబాదు-(అధ్యక్షుడు) 2. శ్రీ టి. వి. రెడ్డి, వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు-(కన్వీనరు) 3. శ్రీ యస్. హెచ్. వి. కృష్ణమూర్తి (బియ్యం స్పెషలిస్టు, రాజేంద్రనగర్) శ్రీ ఎ. కన్నయ్య నగరి చిత్తూరుజిల్లా, 5. శ్రీ ఐ. అచ్యుతరామరాజు చిన కాపవరం (పశ్చిమగోదావరిజిల్లా, పశ్చిమగోదావరిజిల్లా, 6. శ్రీ ఇ. బి. వి. రాఘవయ్య, జిల్లా పరిషత్తు సభ్యుడు కుందేరు కృష్ణాజిల్లా 7. శ్రీ సి. కె. అనవేమారెడ్డి, అనంతరాజుపేట ఆర్. యస్. (పశ్చిమగోదావరి) కడపజిల్లా 8. శ్రీ యస్. వెన్నారెడ్డి రాజ్యసభ సభ్యుడు 3వ4-872 బర్కత్‌పుర హైదరాబాదు 9. శ్రీ బి. పాపయ్య పర్సనగర్ కర్నూలు. మహబూబునగరజిల్లా సంఘం ప్రధాన కార్యస్థానం హైదరాబాదు.

యకరానికి 10 వేల పౌనుల ధాన్యం

కటికినేని నరసింహారావు కృషి ప్రశంస

హైదరాబాదు, జూన్ 19: నల్గొండ జిల్లా పెద్దాపురం పంచాయతీ సమితి పాలలోని పలుమగూడా వాస్తవ్యులు శ్రీ కటికినేని నరసింహారావు యకరానికి 10,120 పౌనుల ధాన్యం పండించారు. బ్రాన్ మేళా సందర్భమున ఏర్పాటైన ఉత్సవములో శ్రీ నరసింహారావును సమీప వ్యవసాయ పరిక రాలు ఇచ్చి సత్కరించారు.

రసాయనిక ఎరువులు మేలురకము విత్తనములు వాడి సాంద్ర కృషిద్వారా అధికోత్పత్తి సాధ్యమైనదని శ్రీనరసింహారావు చెప్పారు. 20 బస్తాలు పంజేభూమిలో ఇప్పుడు 50 బస్తాల ధాన్యం పండుతోందన్నారు.

ఢిల్లీ, పంజాబులలో ఒక్కరోజున 300 మంది అకాలీల అరెస్టు

రాజధానిలో రోజు వారీ సత్యాగ్రహానికి శిరోమణి అకాలీ దళం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 20: రాజధానిలో గత ఆదివారం నాడు (12-వ తేదీ) అకాలీలపై పోలీసులు, జరిపిన 'హింసాకాండ'కు నిరసనగా నిన్న ఇక్కడా, పంజాబు రాష్ట్రంలోనూ శిరోమణి అకాలీదళం పూర్తిగింపులూ సభలూ జరిపించింది.

ఈ సందర్భంలో ఢిల్లీలో 11 మందీ అరెస్టు చేయబడినారు. పంజాబులో అన్నిచోట్లా కలిపి అరెస్టు అయినవారి సంఖ్య మూడు నాలుగు వందలమధ్య వున్నట్లు తెలిసింది.

పంజాబీ సుబాను సాధించటానికి శాంతియుత అహింసాత్మక పోరాటం సాగించటానికి నిశ్చయించుకున్నట్లు శిరోమణి అకాలీదళం మళ్ళీ తీర్మానించింది.

ఢిల్లీలో ఇక రోజూ 11 మంది చొప్పున నిప్కుల అరెస్టు కొరకారని పానిక అకాలీదళం అధ్యక్షుడు ప్రకటించారు.

అమృత్సర్‌లోని సువర్ణ దేవాలయం అసిస్టెంటు మేనేజరు సర్దార్ గుర్దాస్ సింగ్‌ని హోషియార్ పూర్ జిల్లా అనందపూర్ సాహిబ్‌లో అరెస్టు చేశారు. నేరస్థులకు ఆశ్రయ మిచ్చిన నేరం చేసినందుకు ఈయనను పట్టుకోవాలని పోలీసులు ప్రయత్నిస్తూ వచ్చారు.

ఢిల్లీలో నిన్న అకాలీదళం 'సూర్యా' చాలా కాంతంగా జరిగింది. ఇది జరగటానికి రెండు గంటలముందే పోలీసులు సిక్ గంజ్ గురుద్వారా ప్రాంతంలో ఎవ్వరూ లేకుండా చేశారు. 11 మంది అకాలీలో గురు ద్వారాలో గురుగ్రంథ సాహిబ్‌ముందు 'సర్వకాల సర్వావస్థలలోనూ కార్తవ్య రహితంగా ప్రవర్తిస్తాను' అని ప్రమాణంచేసి జయకేకలు వేశారు. వారు వచ్చీ రాగటంతోటే పోలీసులు నిర్బంధించి, వాన్‌లో ఎక్కించి తీసుకు పోయారు. 'పంజాబు సమస్యా పరిష్కారానికి సిరోమణి పంజాబీ సూబా సిద్ధాంతం' అని ప్రాసివున్న అట్టలను చేత పుచ్చుకొన్నారట ఈ సిక్కులు. ఈ పోస్టర్లు తూడటానికి వచ్చిన సిక్కులంతా గురుద్వారాలోనే వుండిపోయారు. చుట్టుపక్కల నివసించే వారు మాత్రం ఇళ్ళకెళ్ళండి, మేడల మీదికి, లేదా, పరంజాలమీద చూడాలని పోలీసులు.

అరెస్టు అయినవారు నినాదాలు కూడా అంగీకరించి సహకరించవలసిన, కాని పిలిచి నిలబెట్టి పోలీసులకు సహకరించటం కుదరదని పోలీసు డిప్యూటీ కమిషనరు అన్నారు.

దీనికిముందు గురుద్వారా ఆవరణలో సభ జరిగింది. స్థానిక అకాలీదళం అధ్యక్షుడు సర్దార్ రాజ్ పాల్ సింగ్ ఉపన్యసిస్తూ, మార్చి ప్రారంభించవలసిందిగా అమృత్సర్‌నుంచి పంజాబీ సుబా ఉద్యమం నియంత సంత్ ఫతేసింగ్ ఢిల్లీ శాఖకు వర్తమానం చేశారని చెప్పారు. ఇక రోజూ ఇక్కడ 11 మంది చొప్పున అరెస్టు కొనసాగనీ, వివిధ ప్రాంతాలనుంచి చాలామంది పాంటీర్లు ఈ ఉద్యమంలో పాల్గొనటానికి వస్తున్నారనీ, ఇది చాలాకాలం జరుగుతుందనీ ఆయన అన్నారు.

అక్కడచేరిన సిక్కులు చాలామంది ఉద్యమం నిర్వహణకు విరాళాలు ఇచ్చారు.

ఆదివారంనాటి సంఘటనలు

శ్రీనగరి ఆదివారంనాడు పోలీసులకు, అకాలీలకు జరిగిన సంఘర్షణలలో 7 గురు మరణించారనీ, వెయ్యిపైచిలుకుమంది గాయపడ్డారనీ, పోలీసులు పట్టుకొని తీసుకుపోబడిన 458 మంది అరెస్టు తెలియలేదనీ ఈ సభలో శ్రీ సి. తీర్మానంలో ఆరోపించారు.

ఈ జరిగినట్లు కుట్ర అబద్ధాలని పోలీసు డిప్యూటీ కమిషనర్ వెంటనే ప్రకటించారు. ఇటువంటి ఖంగారు పుట్టించే వార్తలను ప్రచారం చేసేవారు శిక్షార్హులవుతారని హెచ్చరిక చేశారు.

పంజాబులో ఈ నిరసనదినం సంబంధంలో జరిగిన అరెస్టులనిక్కరం. అమృత్‌సర్‌లో 181 మంది, పటియాలా 7 గురు, లుధియానాలో 19. హుషార్‌పూర్ 22. జలంధర్‌లో 14. పాటియాలాలో 11. అంబాలాలో 4.

నాగార్జునసాగర్: మరో 5 కోట్లు

రెండవ ప్రణాళికలో ఖర్చు 37 కోట్లు హెచ్చింపు: 3 వ ప్రణాళికలో మొదటి దశ పూర్తి అయ్యేటీలు

హైదరాబాద్, జూన్ 20: నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రింద ద్వితీయ ప్రణాళికలో కేటాయింపును రు 32 కోట్ల నుండి 37 కోట్లకు హెచ్చించారు. పని జోరు నుబట్టి ఈ మొత్తము హెచ్చించవ బడింది.

తృతీయ ప్రణాళికా కాలంలో ఈ ప్రాజక్టు కోసము మొత్తము రు 60 కోట్ల వరకు ఖర్చుచేయవలసి వుంటుందని ఈ కాలంలో ప్రాజక్టు నిర్మాణం మొదటి దశ పూర్తి అవటమేగాక రెండవదశ పని కూడా కొంతవరకు ప్రారంభమవుతుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. తృతీయప్రణాళిక ప్రమాణం ఎంత అయినప్పటికీ నాగార్జునసాగర్ ప్రాజక్టుకు కావలసి రు 60 కోట్లు అల్లాగే వుంటుంది. తృతీయ ప్రణాళిక ప్రమాణం గూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రణాళికా సంఘముమధ్య జూలైలో చర్చలు జరుగగలవు.

"ప్రస్తుత ఖారీఫ్ పంటకు తృతీయ ప్రణాళిక నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వము స్వయంగా 105 కోట్ల వరకు సంపాదించుకోవచ్చును. సాధారణముగా భారత ప్రభుత్వము ఈ మొత్తానికి రెండు రెట్లు అంటే దాదాపు 210 కోట్ల వరకు ఇస్తారు. దీనినిబట్టి మన ప్రణాళిక ప్రమాణము రు. 320 నుండి 350 కోట్ల వరకు వుండవచ్చును. ప్రణాళికా సంఘంకూడా ఈ విధంగానే సూచించి వుంది. ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళిక ముసాయిదాలో రు. 482 కోట్ల పెట్టుబడి అందనా వేశారు. ప్రణాళికా సంఘం సూచన ననుసరించి ఈ మొత్తాన్ని తగ్గించవలసి వుంటుంది. ఈ తగ్గింపు పని, ప్రాధాన్య క్రమనిర్ణయం సచివాలయంలో జరుగుతోంది. పరిష్కరించబడిన ముసాయిదా ఆమోదం నిమిత్తము మంత్రివర్గం ముందుకు వెడుతుంది. ఈ ముసాయిదా ప్రాథమికంగా రాష్ట్ర ప్రతినిధులు ప్రణాళికా సంఘంతో చర్చిస్తారు. ఈ ముసాయిదా ప్రణాళిక ప్రమాణము రు. 400 కోట్ల వరకు వుండవచ్చును అని" ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

రాష్ట్రపతి రష్యా ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

రాల్ కపూర్ శ్రీ రాధాకృష్ణన్ చేత పదవిస్వీకార ప్రమాణం చేయించారు.

ఈపదవి స్వీకారోత్సవం రాష్ట్రపతి భవనంలోని 'అశోక అర'లో జరిగింది. ప్రధానామాత్యుడు శ్రీనెహ్రూ, మంత్రులు, పెద్ద ఉద్యోగులు హాజరైనారు.

రాష్ట్రపతి ఇదివరకు శాలువాగెడు సార్లు అన్యదేశాలకు వెళ్లి వున్నా, ఉపరాష్ట్రపతి ఈ పదవిని స్వీకరించటం ఇదేమొదటిసారి. ఇదివరకు చెప్పడం ఇట్లా జరగలేదు. ఈసారి ఇట్లా జరగటంలో విశేష రాజకీయ ప్రాధాన్యం ఏమీలేదనీ, న్యాయశాస్త్ర సంబంధమైన కొన్ని లాంఛనాల నిమిత్తమే ఇది జరిగిందనీ అభిజ్ఞులు అన్నారు. పార్లమెంటు ఇప్పుడు సమావేశం కావటంలేదు కనుక కొన్ని ఆర్డినెన్సులు చేయవలసి రావచ్చునని, అటువంటి దానికి రాజ్యాంగం రీత్యా రాష్ట్రపతి చేత్రాలు అగత్యంఅవుతుంది. అటువంటి దానికోసమే ఈ ఏర్పాటు జరిగింది. అని అభిజ్ఞుల అభిప్రాయం.

ఈ పదవి స్వీకారానంతరం రాష్ట్రపతి భవనం వాద్య బృందం జాతీయ గీతాన్ని వాయిస్తుండగా, రాష్ట్రపతి పతాక ఎగురవేయ బడింది.

టాష్కెంట్‌లో

మాస్కో, జూన్ 20: భారతరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాస్కోవస్తూ, దారిలో టాష్కెంటులో నేటి ఉదయం కొంతసేపు ఆగారు.

సోవియట్ భూమిమీద వారుఅడుగు పెట్టడం ఇదే తొలిసారి. అక్కడవారికి సుప్రీం సోవియట్ అధ్యక్షుడు మండలి ఉపాధ్యక్షుడు శ్రీ అరుమేనియన్ ఆదరపూర్వకమైన స్వాగతం ఇచ్చారు. విమానాశ్రయంలో సైనిక గౌరవవందనం చేయబడింది. భారత, రష్యా, ఉజ్బెకిస్తాన్ జాతీయగీతాలు సైనిక వాద్య బృందంచే వాయించబడినాయి.

'ప్రావ్దా' స్వాగతం

సోవియట్ రష్యా ప్రముఖ పత్రిక "ప్రావ్దా" నేడు మొదటిపుటపై డాక్టర్ ప్రసాద్ బొమ్మనూ, జీవిత విశేషాలనూ ప్రచురించింది.

సోవియట్ ప్రజలు శ్రీ ప్రసాద్ ద్వారా, ఆసియాలో తమకు అత్యంత మిత్రులయిన భారత ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నారని ఆ పత్రిక ప్రాసింది.

ప్రపంచశాంతి, ఆయుధ నిర్మూలన, అంతర్జాతీయ స్నేహ సహకారాల కోసం జరిగే మహోన్నత కృషిలో భారతదేశం తమకు నమ్మిన సహచరుని వలె వున్నదనీ, అభ్యుదయపథంలో సుఖశాంతులు సాధిస్తున్నదనీ సోవియట్ ప్రజలు భావిస్తున్నట్లు కూడా ఆ పత్రిక ప్రాసింది.

ఇతర చోట్ల జపాన్ క్రీనీడ

టోకియో అల్లరులు మెంజీస్ హెచ్చరిక

సిడ్నీ, జూన్ 20: జపానుకు ఐసెన్‌హోవర్ రాకుండా కమ్యూనిస్టులు చేసినందున ఇతర ఆసియా రాజ్యాలలోని కమ్యూనిస్టులు కూడా ప్రభుత్వాలను కూలద్రోయడానికి ప్రయత్నించవచ్చునని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ రాబర్ట్ మెంజీస్ నేడిక్కడ హెచ్చరించారు.

శ్రీ ఐసెన్‌హోవర్ జపాన్ పర్యటనను రద్దు చేసుకొనడం కమ్యూనిజం ప్రధానికి ఘన విజయమని స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యాలు గుర్తించ వలెనని కూడా ఆయన పత్రికాప్రచారం.

రాజభవనం వార్తలు

హైదరాబాదు, జూన్ 20: శ్రీమతి పువ్వార్ రాణి నిన్న రాజభవనంలో శ్రీమతి లలితా పాటార్ సుకలను కున్నారు.

రని ఆ పత్రిక ప్రాసింది.

ప్రపంచశాంతి, ఆయుధ నిర్మూలన, అంతర్జాతీయ స్నేహ సహకారాల కోసం జరిగే మహోన్నత కృషిలో భారతదేశం తమకు నమ్మిన సహచరుని వలె వున్నదనీ, అభ్యుదయపథంలో సుఖశాంతులు సాధిస్తున్నదనీ సోవియట్ ప్రజలు భావిస్తున్నట్లు కూడా ఆ పత్రిక ప్రాసింది.

కిషీ రాజీనామా తథ్యం: ఇకేడాకు జపాన్ ప్రధాని పదవి

దేశంలో ఎన్నికలు జరిగే అవకాశం: బుధవారంనాడు బ్రహ్మాండమైన సమ్మె

శ్రీ ఇకేడా లోగడ ఆర్థిక మంత్రిగా కూడా పనిచేశారు. ప్రధాని కాగల అభ్యర్థులలో ఈయనపేర గట్టిపట్టు అని అంటున్నారు.

టోకియోలో శాంతి: కిషీకి అశాంతి

భద్రతాసంధి దానంతటదే ప్రమాదపడిపోయినమీదట కల్లోలాలతో అగ్నిగుండంగా వున్న టోకియో వల్లకాడు వున్న కొద్దీ కిషీకి రాజీనామా చేయించడానికి ఒత్తిడి పెరుగుతున్నది.

రాజధానిలో ప్రశాంతి ఏర్పడగానే కిషీ పార్టీలోని కిషీ వ్యతిరేకులు సమావేశం జరిపి మొత్తం మంత్రివర్గం రాజీనామా చెయ్యాలని, భద్రతా ఒప్పందంపై ప్రజల నిర్ణయం తెలుసుకోనేందుకుగాను ఎన్నికలు జరపాలని నిర్ణయించారు.

కిషీ ప్రభుత్వానికి, అమెరికా-జపాన్ భద్రతా ఒప్పందానికి నిరసనగా ఐదు వారంరోజుల క్రితం మొదలైన సమ్మె కొనసాగుతూ ప్రధాన రైల్వే యూనియన్ కలు జనరల్ కౌన్సిల్ తీర్మానించింది.

లేఖలు

దగ్గుబాడు కాలువ నిర్మాణం

కార్యా, దగ్గుబాడు కాలువ విషయమై పల్లెల్ పర్యటనమంత్రి పల్లా కింద్రిన అభిప్రాయములు ఇటీవల పత్రికలలో కనిపించినవి. అది కాలా పనులకుపనికి వచ్చునని అందుకు ఈ ప్రాంత రైతులకు సంతోషములు. ఈ సందర్భంలోనే కొన్ని చూడాలని మహాపక్షి జరుగుటకు తీర్మానాలు చేసిన ప్రాయ పర్యటనలు అయితే ఆర్థిక గ్రామములలో ప్రచారంచేసి యాంటిని. శ్రీ అల్లూరి సర్వేశ్వరరావు గారు నూరించిన విధంగా ఈ ప్రాజక్టు సంబంధించిన ఖర్చులో, అయకట్టులోని రైతులు తమ కాటాను అభివృద్ధి పన్నులరూపంలోగాని, మరే ఇతర పన్నులరూపంలోగాని చెల్లించుటకు సంసిద్ధులుగా ఉన్నట్లు తెలియజేయుటకుగాను 1-8-0 స్టాంపు పైన సంతకములు సేకరించి మంత్రిగారికి పంపించినట్లు తమ కాటాను అభివృద్ధి పన్నులరూపంలోగాని, మరే ఇతర పన్నులరూపంలోగాని చెల్లించుటకు సంసిద్ధులుగా ఉన్నట్లు తెలియజేయుటకు 1-8-0 స్టాంపు పైన సంతకములు సేకరించి మంత్రిగారికి పంపినట్లు కూడా సమాచారము కలదు. కాబట్టి నిజముగా రైతులు ఆసక్తిగలవారే యగుదురు.

కాలువ నిర్మాణం ఆలస్యంగా జరిగితే ప్రజలకు నీరు సరఫరా అవుతుందా ప్రభుత్వానికి మంచి ఆదాయంకూడా వస్తుంది. కనుక తక్షణ ప్రభుత్వాన్ని ద్వితీయ ప్రణాళికా కాలంలోనే అమలుజరిపి, రైతులకష్టాలు నివారించాలని మహాపక్షి ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

మోపర్తి పాంచాలరావు,
(కార్యదర్శి, చేబండ్ల మండల కాంగ్రెస్ సంఘం.)

యలమంచిలిలో టపా బట్వాడా: ప్రజల ఇబ్బంది

అయ్యా, యలమంచిలి గ్రామము నందు మీ పేజీ 1 రేడి నుండి మొదలు, జనతా బండు ఆదివారమునకు, ప్రజలు చేసిన తీవ్రమైన ఆందోళన ఫలితముగా మే 1 రేడినుండి జనతా బండ్లను మార్గము అమలుపరుస్తున్నారు. ఇందుకు ప్రభుత్వ

ఉద్యోగులు

జి.వి. 15-8/1-180-145 రోజుబత్తా జీతభత్యాలిస్తాం 18-30వయస్సు, మెట్రిక్ SSLC లేదా అంతకు పైచదువు కావాలి. నమర్థతనుబట్టి పిండిపేట్, మద్రాస్-5 పేరున మాత్రమే ప్రాస్పెక్టస్‌కు రు 2/- M. O. పంపాలి (ప్రకటన) మిస్. పద్మావతి (మేనేజర్)

శ్రీ ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా

1960-61 సం॥ నకు సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ డిప్లొమా కోర్సులకు ప్రవేశానికి దరఖాస్తులు కోరుచున్నారు. దరఖాస్తులు 30-6-60 లోపల సమర్పించవలెను. ఫారములో ప్రిన్సిపాల్ గారికి దాఖలు చేయవలెను. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములు కావలసిన వారు రు 1/- చొప్పున ప్రిన్సిపాల్ గారికి మనీఆర్డరు చేసి పంపవలెను. పై యాడు కోర్సులకు ఒక్క దరఖాస్తు ఫారము చాలును. ఎన్ని దరఖాస్తు ఫారములకైనా రు 2 యు తిరగుల పంపవలెను!—

(1) 9" × 4" కొలతల కవరు, దానిపై దరఖాస్తుదారుని చిరునామా. గమ॥ పైపల పోస్టేజి బిళ్ళలు అంటించి యుండవలెను.

(2) రు 1/- మనీఆర్డరు చేసి పొందిన రశీదు జోడించి పంపవలెను.

సూచన: అర్హతగల అన్ని అభ్యర్థులు, కొంతమంది మేధావులైనప్పటికీ, కొన్ని కారణాల వల్ల ప్రిన్సిపాల్ గారికి దాఖలు చేసిన దరఖాస్తులు అంటించి యుండవలెను.

తణుకు, పశ్చిమగోదావరి జిల్లా } ప్రిన్సిపాల్.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని పుండే త్వరలు, పోస్టల్ ట్యూషన్ పొంది ప్రభుత్వ రిజిస్టర్డ్ పొందిన కాలేజ్ వారా మీరు డిగ్రీలు పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College, (AM) Jullunder City.

పిల్లలు పక్కలో మూత్రము

పిల్లలు 2 నుండి 3 సం॥ వయస్సు వరకు పిల్లలు పక్కలో మూత్రం పోయడం సాధారణం. ఇది ఎలా ఆపగలరు? ఇదొక పెద్ద సమస్య. ఇదివరకు ఎన్నో మందులు వాడి ఉండవచ్చు. అయితే ఈ మందు ఒక్కటి వాడండి. ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకోండి. ఇది పిల్లలకు ఇష్టమైనది. ఇది పిల్లలకు ఇష్టమైనది. ఇది పిల్లలకు ఇష్టమైనది

పి. డబ్ల్యు. డి. ఉద్యోగులకు లంచం ఇచ్చినా పుచ్చుకున్నా శిక్ష!

మంత్రి శ్రీ అల్లూరి హెచ్చరిక

ఉయ్యూరు, జూన్ 20: "కాలువనీటిని భూములకు యిచ్చే సందర్భంలో పి. డబ్ల్యు. డి. ఉద్యోగులు లంచాలు తీసికొన్నట్లయితే ప్రభుత్వానికి తెలియజేయవలసిం. ఆ విధంగా లంచాలు పుచ్చుకున్నవారిని, యిచ్చినవారిని శిక్షిస్తాం" అని నిన్న మధ్యాహ్నం స్థానిక సినీమా హాలులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు హామీ యిచ్చారు.

అయకట్టు అధికంగా గలవారు ముందుగా నీటిని పొందేందుకు సూపర్ వైజర్లు ముందరివారికి లంచాలిస్తున్నారనే వదంతి ఉన్నదనీ, ప్రజలే యీ విధంగా స్వలాభంకోసం అధికారులకు లంచం పుచ్చుకోనడం నేర్పరాదనీ విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు జిల్లా పరిషత్తు సభ్యుడు శ్రీ ఈడ్పుగంటి బాల వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కాకాని వెంకటరత్నం స్వాగతం చెప్పారు.

కొంతమంది రైతులు చెరకును ఫ్యాక్టరీకి అందజేయకుండా పూరాతయారుచేసే ఉద్దేశంతో స్వయంగానే బెల్లం తయారు చేస్తున్నారనీ, ఇందువల్లనే బెల్లంధర బాగా పెరిగిపోయిందనీ అన్నారు.

కాంగ్రెస్ బాదులు పూర్వంకన్నా అధిక త్యాగంతోను, వికసత్వంతోను కలిసి పనిచేసి దేశాభివృద్ధికి పాటుపడాలని, నిజాలకు కాక నిర్మాణ కార్యక్రమాలకు స్థానం యివ్వాలనీ కోరారు.

శ్రీ ఈడ్పుగంటి బాల వీరరాఘవయ్య ఇక్కడి పంటబార ఫ్యాక్టరీలోని దరిద్రస్థితులను వివరించి, అక్కడ కలుగజేయవలసిన సౌకర్యాలను తెలియచేశారు. శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ పసరపల్లి విశ్వేశ్వరరావు ప్రభృతులు మాట్లాడారు.

శ్రీ సత్యనారాయణరాజు ఇక్కడకు నేటిఉదయం విజయవాడ నుండి వచ్చారు. ఇక్కడకు రెండుమైళ్లలోని తోట్లవల్లూరులో సహకార సరపరి సంఘం గిడ్డంగులకు ప్రారంభోత్సవం జరిపారు.

సాయంకాలం తళుక్కుగా అలంకరించిన కారులో శ్రీ సత్యనారాయణరాజును పురవీధులలో ఊరేగించారు. శ్రీ కాకాని, శ్రీ కాలిశెట్టి బుచ్చిసుందరరావు, కాపయుండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. శేషరామకృష్ణ ప్రసాద్, కాపల సభ్యుడు శ్రీ పేట కామయ్య, కైకలూరు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య ఊరేగింపులో పాల్గొన్నారు.

నోబెల్ శాంతి బహుమానం

దక్షిణాఫ్రికా కాంగ్రెస్ నాయకుని కివ్వాలని సలహా

మాంచెస్టర్, జూన్ 17: అల్బర్ట్ లూతూలీ, వెనుకటి దక్షిణాఫ్రికా ముఖ్యునికి శాంతి నోబెల్ బహుమానాన్ని యివ్వవలసిందిగా బ్రిటన్‌లోని ప్రముఖులు సలహాలిచ్చినట్లు 'గార్డియన్' పత్రిక నేడు తెల్పింది.

"ఈ సలహాలు ఇచ్చినవారిలో ప్రముఖ రాజకీయచేతలు, జర్నలిస్టులు, విశ్వవిద్యాలయాలు, న్యాయవాదులున్నారు" అని ఈ పత్రిక పేర్కొన్నది.

60 ఏండ్ల ఈ ప్రముఖ ఆఫ్రికా నాయకుడు ఆఫ్రికాలో తన జీవితం మంతా శాంతికాసనై గడపటము ఈ నోబెల్ బహుమాన మొసగుటకు ముఖ్య కారణం. అని పత్రిక పేర్కొన్నది.

ఆయన్ను నిర్బంధించే సమయంలో తలపైన పోలీసువారి దెబ్బ తగిలినా కూడా తన దేశ ప్రజలకు శాంతి మార్గాన్ని ఉద్బోధించటంలో వెనుదీయలేదు.

దక్షిణాఫ్రికాలోని ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు ఉద్యమానికి డిసెంబరు 24 న దాన్ని నిషేధించేవరకు దానికి అధ్యక్షుడుగ శ్రీ లూతూలీ ఉండినారు.

ఆయన యిప్పుడు ప్రిటోరియాలో నిర్బంధంలో వున్నారు.

అధినాయక సమావేశ వైఫల్యం

అమెరికాదే బాధ్యత: క్రుశ్చేవ్ ఆరోపణ

మాస్కో, జూన్ 18: గత మాసం పారిస్‌లో శిఖరాగ్ర సమావేశం విఫలమైనందుకు బాధ్యత అమెరికాదేనని నిందిస్తూ లండన్‌లోని సెంట్ పాల్స్ చర్చిలోని సంగీతమేళ నాయకుడు కానన్ కాలిన్స్‌కు సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ జాబు వ్రాసినట్లు నేడు 'టాస్' ప్రకటించింది.

మే 20-న కానన్ కాలిన్స్ వ్రాసిన జాబుకు జవాబుగ "అమెరికా ప్రభుత్వం ముందుగ ఆలోచించి పారిస్ సమావేశాన్ని విఫలం చేసింది" అని రష్యాప్రధాని పేర్కొన్నారు.

గుడివాడప్రాంతంలో దొంగల బీభత్సం

(స్వకీయ విలేఖరి)

నడిపాక, జూన్ 19: స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. రామచంద్రరావు, ఐ. డి. పార్టీ సహాయంతో మెరుకుమిల్లి సూర్యనారాయణ అనే గజదొంగను అరెస్టుచేసి అతనివద్ద 2000 రూపాయలు ఖరీదుచేసే, కండి, బంగారం, వగైరా స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ కైకలూరు తాలూకా లింగాల గ్రామంలో పాలికొని వెంకట్రామయ్య ఇంట్లో దొంగతనంవల్ల ఇంకా దొంగతనాలకు సంబంధించిన వస్తువులుకూడా దొరుకుతున్నాయి. ఇతను, ఇతని అనుయాయులు, హైదరాబాదు మొదలగు పట్టణాలలో కూడా చేసిన దొంగతనపు సొమ్ములు జయటపడుతున్నాయి.

ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరు, ఐ. డి. పార్టీ సహాయంతో వీరాల వాస్తవ్యులు భాగించి అనేభోటు దీని, అబ్బాస్ భాషా అనే బాబుని ఇక్కడ అరెస్టు చేసి గుంటూరులో రంగిశెట్టి సూర్యనారాయణగారి ఇంట్లో చేసిన దొంగతనం తాలూకు బంగారం, కండిని, సుమారు 4000 విలువైన కలిగి పట్టుకున్నారు. ఇదివరలో ప్రభుత్వం తమ దొంగతనం అమాంతీసినవారికి బహుమతి ఇస్తామని కరపత్రాలు కూడా చేసింది.

ప్రతిరోజూ మూడుతాలూకాలనుతోట్లఅయి వాతదొంగతనాలువినవస్తున్నాయి. పట్టణాలలో వాటాలప్రకారం, ఆయా, గ్రామాలవారే కావలి కాచుకుంటున్నారు. పట్టణ, తాలూకాప్రజలు చాలా భయభ్రాంతులతో కాలం గడుపుతున్నారు.

మద్రాస్ ప్రభుత్వ సిబ్బంది జీతాల వృద్ధి

(స్వకీయ విలేఖరి)

ఇల్లాపుంది: రు 150 జీతము వరకు రు 10 లు, రు 150 కి పైన రు 800 లోపు వారికి రు 20 లు ఇస్తారు. కనీస జీతము రు 800 లకు మించినవారికి కరవు భత్యము వుండదు." అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వైద్యము, ప్రజారోగ్యం, వ్యవసాయం, పశుగణాభివృద్ధి, మత్స్యశాఖ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులలోని ఉద్యోగుల జీతాలుపెరిగాయి. లాండ్ ఆర్డరు ప్రభుత్వముతండి శ్రేయోరాజ్య స్థాపనకు అనుగుణముగా ఈ పెరుగుదలవుంది. ఈ మార్పులవల్ల పింఛనుదార్లు 18 వేలమంది వరకు సెలవు రు. 4 ల వరకు లాభం పొందుతారు. ఇందు నిమిత్తము 8 లక్షల 65 వేలు ఖర్చు అవుతుంది" అని మంత్రి చెప్పారు.

పనివేళలలో అరగంట హెచ్చింపు మూలముగా ఈ సౌకర్యము వుంటుంది.

సిబ్బంది కొత్తజీతాలు

మద్రాసు, జూన్ 20: వివిధ తరగతుల ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల నుండి మద్రాసు ప్రభుత్వము ఈ క్రింది విధముగా కొత్తజీతాలను అమలుజరపదలచారు.

డిపార్టుమెంటు ఉద్యోగం	పాత జీతం	కొత్త జీతం
పి. డబ్ల్యు. డి. సూపర్ వైజర్లు	100-5-150-10-250	150-5-175-10-225-15-375
జూనియర్ ఇంజినీర్లు	150-10-250	225-15-375
అసిస్టెంటు ఇంజినీర్లు	260-30/2 330-40/2-500	350-25-650
లోయర్ గ్రేడు ఉద్యోగులు	18-1-25	50-1-60
లోయర్ డివిజన్ గుమాస్తాలు	45-3-60-2-90	90-4-110-3-140
అప్పర్ డివిజన్ గుమాస్తాలు	80-5-110-3-125 80-5-110	125-5-175
పోలీసుశాఖ కానిస్టబుల్స్	30.1/2 (ఎ) 40	65-1-70-2-90
హెడ్ కానిస్టబుల్స్	40-1-50-ఇ. బి 2-60	85-2-105
సబ్ ఇన్‌స్పెక్టర్లు	80-3-95-4-115-ఇ.బి-2-135-ఇ.బి-3-150	140-5 220
లోయర్ గ్రేడ్ ఎలిమెంటరీ టీచర్లు	28-1-35	55-1-70
హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు టీచర్లు: ప్రభుత్వం	30-1-50	65-1-70-2-90
స్థానిక సంస్థలు	30-1-45	65-1-70-2-90
ఎయిడెడ్	30-1/2-33	55-1-70-2-90
సెకండరీ గ్రేడు టీచర్లు: ప్రభుత్వం	45-3-60-2-90	90-4-110-3-140
స్థానిక సంస్థలు	45-2-85	90-4-110-3-140
ఎయిడెడ్	45-2-85	90-4-110-3-140
స్కూలు అసిస్టెంట్లు: ప్రభుత్వం	85-5-125-10-175	140-5-180-10-250
స్థానిక సంస్థలు	75-5-145	140-5-180-10-250
ఎయిడెడ్	75-5-145	140-5-180-10-250

ఫిజో అభ్యర్థన

లండన్, జూన్ 20: నాగజాతి ప్రజల స్థితిగతుల గురించి నిజనిజాలు కనుగొనేందుకు ఒక కమీషన్‌ను నియమించాలని నాగ విప్లవకారి ఫిజో నిన్న సూచన చేశారు.

ఆ కమీషన్ నాగజాతి ప్రజల ప్రస్తుత స్థితిగతులనూ, భవిష్యత్తు విషయంలో వారికిగల అభిప్రాయాలనూ స్వయంగా తెలుసుకొని నిజం బట్టడించాలని ఫిజో కోరుతున్నాడు. పూర్తి వివరాలతో తనకు వాఙ్మూలాన్ని ఆ కమీషన్ ముందు పెడతాడట. భిన్నాభిప్రాయం గలవారెవరితోనైనా సరే ఆ కమీషన్‌ముందు కలుసుకొని వాదించటానికి తాను సిద్ధమేనట. నాగజాతీయమండలి అధ్యక్షుని హోదాలో ఫిజో ఈ ప్రకటన చేశారు.

వెండి బంగారాలు ఆశించని దొంగలు

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జూన్ 19: కృష్ణా జిల్లా గుడివాడ తాలూకాలో దొంగతనాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. అందులో సగదు తప్ప, వెండి బంగారాలు దొంగిలించడంలేదు.

గత వారం "ఆంధ్రపత్రిక" విలేఖరి ఇంట్లో 800 సగదు పోయింది. వెండి బంగారాలు దొరికినవి కూడా దొంగ విడిచాడు.

మెర్ క్యు రీ
అనేవే మంచి రకము
పెన్సిల్సు
అనేక రకములలో, రంగులలో ముఖ్యమైన పోస్టు లన్నిటిలో దొరకును.
Manufactured by
THE MADRAS PENCIL FACTORY
3, STRINGER'S STREET, MADRAS-1.

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...
the antiseptic soap
Nahan
ANTISEPTIC SOAP
TATA
FOR PERSONAL HYGIENE
FOR FREEDOM FROM INFECTION
ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం
నహాన్
అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి
టాటా ఉత్పత్తి

ఆంధ్రదేశమంతటా దిగ్విజయంగా ప్రదర్శింపబడుచున్నది!



Printed and Published ... Rao Estates (Indiana) Ltd., by ... at The ... Press, ... Madras-1, Editor: ...